# మనసులో మాట

KANCHARLA


నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..

సంచలన తెలుగు దిన పత్రిక

## ఉత్తరాంధ్ర

| | | |
|---|---|---|
| విశాఖపట్నం | విజయనగరం | అనకాపల్లి |
| శ్రీకాకుళం | అల్లూరి జిల్లా (పాడేరు) | పార్వతీపురం |

బుధవారం 26 ఆగస్టు 2026 పేజీలు 16

1. Central Agency Investigations (Pan India Jurisdiction)

- The Enforcement Directorate (ED) Case (Bhubaneswar Zonal Office): The ED is actively tracking the money laundering angle and mapping the "proceeds crime" under the *Prevention of Money Laundering Act (PMLA)*. They initiated intensi multi-city raids across Hyderabad and Visakhapatnam, freezing 182 corporate bank accounts and seizing assets worth crores.

THE HONOURABLE SRI JUSTICE HARINATH.N

IA Nos.2 & 3 of 2024

in/and

Criminal Petition No:3438 of 2024

13. In the result, it is directed that the petitioner be released on bail on furnishing a bail bond of Rs.1,00,000/- (rupees one lac) with two local solvent sureties for the like amount each to the satisfaction of the learned Court below with the conditions, such as, he shall deposit a property security of Rs. 30,00,000/- (rupees thirty lac); shall submit an undertaking to return and deposit the invested amounts of the account holders of the company as and when intimated, modalities of which, are to be fixed by the court below; and shall submit to the jurisdiction of the investigating authority, whenever directed, without default.

14. In case of any of the above conditions ... shall forthwith entail cancellation of bai... petitioner.

15. The BLAPL is accordingly disposed of

16. An urgent certified copy of this order ... rules.

TUDU (R.K. Pattanaik) Judge

THE HONOURABLE SMT JUSTICE K. SUJANA

AND

Case Type: Criminal Leave Petition

Reg no: 12970/2024

Filing no: 15109/2024

CNR: HBHC010573532024

Case Category: Crlp Criminal Petition U/S 482 Criminal Procedure Code Other Offences Not Covered(Misc.)

Judicial Section: Crim

Bench Type: Single Bench View Orders

2. Odisha State Cases

- EOW Odisha Crime Branch Case (2021): The case that resulted in his actual arrest. Lodged by the Economic Offences Wing (Bhubaneswar), it charges him with establishing fake branch offices to dupe rural investors.
  - Key Acts Invoked: Booked under multiple sections of the IPC (420, 406, 467, 468, 471, 120-B) along with Section 6 of the Odisha Protection of Interests of Depositors (in Financial Establishments) Act (OPID), 2011 and the Price Chits and Money Circulation Schemes (Banning) Act, 1978.

3. Jharkhand State Cases

- Jharkhand High Court Litigations: Multiple local criminal miscellaneous petitions (such as *Cr.M.P. No. 323 of 2023*) have been active in the High Court of Jharkhand. These involve criminal proceedings filed by local police jurisdictions in districts where *Welfare Buildings* collected public funds and shut down offices overnight. Prasad has filed several quashing petitions attempting to dismiss these regional FIRs.

4. Andhra Pradesh & Telangana Cases

- Andhra Pradesh High Court Cases: Prasad is facing regional corporate litigation and criminal quashing petitions (such as *Criminal Petition No. 3438/2024*) in the High Court of Andhra Pradesh at Amaravati. These stem from local collection branches operating in the coastal Andhra region.
- Local Police FIRs: Dozens of scattered individual and group FIRs have been lodged by depositors at police stations across Visakhapatnam, Vijayawada, and Hyderabad, which have now collectively ... subsumed into the larger ED asset ...stigation.

Dhanbad EOW Case

...'s Economic Offences ...ti-Corruption Branch ...xplicitly names Malla ... co-directors for criminal ..., and fraudulent default ...ent.

(2017): ...stered by the CBI ...al operations through ...oderma branch. ...dly left completely unpaid ...posit maturity.

...rimary Chit Fund FIRs (2016): ...BI formally initiated two preliminary ...al cases against him, resulting in the ...st raids on his residential and media ...s in Visakhapatnam.

మళ్ల విజయ ప్రసాద్

# "వెల్ఫేర్" దగాకోర్

## ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

మళ్ల విజయ ప్రసాద్ విశాఖపట్నం రాజకీయాల్లో గుర్తింపు పొందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త మరియు సినిమా నిర్మాత. మళ్ల విజయ ప్రసాద్ తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రారంభించారు. 2009 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరపున విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, టీడీపీ అభ్యర్థి గణబాబు (పి.జి.వి.ఆర్. నాయుడు) చేతిలో ఓటమి పాలయ్యారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఎపిఇడబ్ల్యూఐడిసి) చైర్మన్‌గా కీలక బాధ్యతలు అప్పగించారు. 2024 సెప్టెంబర్‌లో ఆయనను విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త (ఇన్‌ఛార్జ్)గా పార్టీ నియమించింది. ఆయన రాజకీయ ప్రస్థానం అలా సాగుతుండగా వేరొక వైపు ఆయన 'వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్' వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. రియల్ ఎస్టేట్, రవాణా రంగాల్లో వ్యాపారాలు నిర్వహించారు. ఆయన సినీ రంగంలో నిర్మాతగా మారి 'వెల్ఫేర్ క్రియేషన్స్' బ్యానర్‌పై కొన్ని తెలుగు సినిమాలను నిర్మించారు. విశాఖపట్నంలో ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కాలేజీలను స్థాపించారు. 1999లో విశాఖపట్నం కేంద్రంగా ఒక రియల్ ఎస్టేట్ కంపెనీలో కలెక్షన్ ఏజెంటుగా సాదాసీదా జీవితం కొనసాగించిన విజయ ప్రసాద్ కోట్ల రూపాయలకు అధిపతిగా, సినిమా నిర్మాతగా, ఎమ్మెల్యే గా ఎదిగి తీరు అబ్బుర పరుస్తోంది. అది తెలుసుకునే ముందు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది

**(విశాఖపట్నం - మనసులో మాట) :** మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ గ్రూప్ సంస్థలపై గతంలో కొన్ని ఆర్థిక లావాదేవీలకు చెందిన అక్రమాల ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆగస్టు 2026 లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విశాఖపట్నం, హైదరాబాద్‌లలోని ఆయన నివాసాలు, కార్యాలయాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డబ్లుబిఇపిఎల్) సంస్థలో భారీ స్థాయిలో ఆర్థిక అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరియు సీబీఐ దర్యాప్తులో వెల్లడైంది. చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించి ప్రజల నుండి రూ. 2,000 కోట్ల కంటే ఎక్కువ డిపాజిట్లను

..మిగతా 16లో



## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో గన్నెల, రామకృష్ణనగర్‌లో తనిఖీలు నిర్వహణ

**అరకులోయ,ఆగస్టు 25 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాబోయే పర్యటనను పురస్కరించుకునిఅరకులోయ మండలంగన్నెల పంచాయతీ పరిధిలోని గన్నెల,రామకృష్ణ నగర్ గ్రామాల్లో అధికారులు ముమ్మరంగాతనిఖీలునిర్వహించారు.మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ అధికారులతో కలసి ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి అసౌకర్యాలు, ఆవాంఛనియా సంఘటనలు జరగకుండా, అలాగే పర్యటనను విజయవంతం

..మిగతా 14 లో

## రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో 9 పథకాలు



**ఎలమంచిలి, ఆగస్టు 25, మనసులో మాట**

రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో ఎలమంచిలికి కి చెందిన క్రీడాకారులు తమ సత్తా చాటి తొమ్మిది పతకాలు సాధించారు. ఈ నెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు శ్రీకాకుళం లో వైఎస్సార్ కళ్యాణ మండపంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో అనకాపల్లి జిల్లా తరపున సత్య స్పోర్ట్స్ అకాడమీకి చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

..మిగతా 2లో

## ఆహార శుద్ధి రంగంలో సరికొత్త చరిత్ర.. జిల్లాకు రెండు జాతీయ పురస్కారాలు





15

# భజన భక్తులకు చీరలు పంపిణీ ....

- **పంపిణీ చేస్తున్న జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి ఆడారి కాశిబాబు**



**మునగపాక, ఆగస్టు 25, మనసులో మాట**

మండల కేంద్రం మునగపాక పల్లపు వీధి వినాయకుడి గుడిలో ప్రతిరోజు భజన చేసిన భక్తులకు సుమారుగా 20 మంది భజన భక్తులకు ఆడారి కాశి బాబు తన సొంత నిధులతో 20 మంది భజన భక్తులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. భక్తులందరూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, దేవుని పూజలు పునీతమవుతున్న భక్తులందరూ అభినందనలు జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి ఆడారికాసిబాబు అభినందనలు తెలిపారు. ఇది ఆ వినాయకుడు కోవెలలో ప్రతిరోజు భజన చేసే భక్తులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలగా సురేష్, సూరిశెట్టి అప్పలనాయుడు, వేగి రమేష్, సూరిశెట్టి నరసమ్మ నాయుడు, సూరిశెట్టి దురుగు నాయుడు భజన భక్తులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నాయకులు సత్తా చాటుదాం

- **విజనరీచంద్రబాబు నాయుడు ప్రీజనరీ జగన్మోహన్ రెడ్డి పాలన తేడా గుర్తించండి**
- **జనసేన నేత, మునగపాక మాజీ ఉపసర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు**



**మునగపాక, ఆగస్టు 25, మనసులో మాట**

మునగపాక మండల జనసేన నేత బొడ్డేడ అప్పలనాయుడు స్థానిక విలేకరులతోమాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను బేరీజు వేసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవహరిస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కచ్చితంగా ఒకటో తారీఖునే ఇస్తున్నారని, చంద్రబాబు నాయుడుకు , పవన్ కళ్యాణ్ కు వృద్ధుల ఆశీర్వాదాలు ఎప్పుడూ ఉండాలని విజ్ఞప్తి చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో అన్ని రంగాలను అస్తవ్యస్తం చేసి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, నేటి కూటమి నాయకులు అపారమైన అనుభవంతో రాష్ట్రాన్ని శరవేగంగా అభివృద్ధి చేసి చూపిస్తున్నారని అన్నారు.వైసీపీ నాయకులకు ప్రజల దగ్గరకు వెళ్లి ఓటు అడిగే నైతిక హక్కు కోల్పోయారని ఆయన ఆరోపించారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రభంజనం సృష్టించబోతుందని, ఇది తప్పక జరిగి తీరుతుందని అప్పలనాయుడు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# చెత్త వేస్తే రూ.10 వేల జరిమానా

- **న్యూ శాంతినగర్, బాలాజీనగర్‌లో లిట్టర్ పెనాల్టీ డ్రైవ్**




**విశాఖపట్నం సిటీ, ఆగస్టు 25 ( మనసులో మాట ) :**

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే ఇక జరిమానా తప్పదు. పారిశుధ్య నిబంధనలను ఉల్లంఘిస్తూ చెత్త వేస్తున్న వారిపై జీవీఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. 12వ వార్డు పరిధిలోని న్యూ శాంతినగర్, బాలాజీనగర్‌లో మంగళవారం నిర్వహించిన లిట్టర్ పెనాల్టీ డ్రైవ్‌లో గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ వద్ద చెత్త వేసినందుకు రూ.10,000 జరిమానా విధించారు.
ప్రజల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించేందుకు అక్కడ నోటీస్ బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, పరిసరాల పరిశుభ్రతను కాపాడుతూ జీవీఎంసీ పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, హెల్త్ ఆఫీసర్ ప్రసాద్‌రావు, శానిటరీ సూపర్‌వైజర్ సత్యనారాయణ, 12వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ మీరా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనవాణి.. జనవాణిలో 8 ఫిర్యాదుల స్వీకరణ

- **జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర**



**నాతవరం ఆగస్టు 25( మనసులో మాట)**

ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యంగా నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సీపట్నం నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించి, సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనవాణి కార్యక్రమంలో శానిటేషన్, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రహదారులు, ఆస్తి తగాదాలు, విద్యుత్ తదితర సమస్యలకు సంబంధించి మొత్తం ఎనిమిది ఫిర్యాదులు అందినట్లు సూర్యచంద్ర తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం లభించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ శాఖల పరిధిలో పరిష్కరించాల్సిన సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు జనవాణి కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేసేందుకు జనసేన కార్యాలయాన్ని సంప్రదించాలని, సమస్యల పరిష్కారం కోసం పార్టీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు సూరి శేఖర్, నాయకులు గుడివాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో 9 పథకాలు

**ఎలమంచిలి, ఆగస్టు 25, మనసులో మాట**



రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో ఎలమంచిలికి కి చెందిన క్రీడాకారులు తమ సత్తా చాటి తొమ్మిది పతకాలు సాధించారు. ఈ నెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు శ్రీకాకుళం లో వైఎస్సార్ కళ్యాణ మండపంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో అనకాపల్లి జిల్లా తరఫున సత్య స్పోర్ట్స్ అకాడమీకి చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.
ఈ పోటీల్లో జూనియర్ బాలికల అండర్ 46 కేజీల విభాగంలో ఎం. హర్షిత బంగారు పతకం సాధించగా, పి. సింహాద్రి రజత పతకం సాధించారు. సబ్ జూనియర్ బాలికల అండర్35 కేజీల విభాగంలో ఎం. రిత్విక, క్యాడెట్ బాలికల ఓవర్59 కేజీల విభాగంలో రిజ్వానా బేగం, అండర్68 కేజీల విభాగంలో పి. గాయత్రి వర్షిణి, జూనియర్ బాలుర అండర్55 కేజీల విభాగంలో ఆర్. విష్ణు వర్ధన్, సీనియర్ విభాగంలో పి. రవితేజ, వి. జగన్, టి. సాయికుమార్ కాంస్య పతకాలు సాధించారు.
క్రీడాకారుల ప్రతిభపై సత్య స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్ నగిరెడ్డి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. విజేతలను టైక్వాండో సంఘం అధ్యక్షుడు జగదీష్ పాల్, ఉపాధ్యక్షుడు రాయవరపు సుధాకర్, టీమ్ మేనేజర్లు పి.వి. రమణ, ఎం. గోపి తదితరులు అభినందించారు. భవిష్యత్ పోటీల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ట్యాంక్ కూలింది.. కూటమి నాయకుల అవినీతి బట్టబయలైంది

- **నాణ్యత ప్రమాణాలు గాలికొదిలేయడం వల్లే ప్రమాదం: రామకృష్ణ**
- **ఏఈ, డీఈల పర్యవేక్షణపై తీవ్ర విమర్శలు.. చర్యలు ఏమిటో చెప్పాలని డిమాండ్**



**నక్కపల్లి, ఆగస్టు 25 (మనసులో మాట):**

ఆర్‌అండ్ఆర్ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న రెండు లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ కూలిపోవడానికి కూటమి నాయకుల అవినీతి, అధికారుల నిర్లక్ష్యమే కారణమని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి వీసం రామకృష్ణ ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులపై ఏఈ, డీఈల పర్యవేక్షణ కొరవడిందని, గజపతినగరం డీఈని ఇక్కడ ఇన్‌చార్జిగా నియమించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. నాసిరకం కలపను ఉపయోగించడం వల్లే నిర్మాణం కుప్పకూలిందని ఆరోపించారు. స్లాబ్ నిర్మాణానికి వినియోగించే మెటీరియల్‌ను ముందుగా ల్యాబొరేటరీలో పరీక్షించి, నాణ్యత నిర్ధారణ అనంతరం మాత్రమే పనుల్లో ఉపయోగించాల్సి ఉందన్నారు. ఈ నిబంధనలను పాటించకపోవడం వల్లే ప్రమాదం చోటుచేసుకుందని విమర్శించారు.
రాయవరం మండలంలో వాటర్ ట్యాంక్ నుంచి స్వల్పంగా లీకేజీలు వచ్చిన సందర్భంలోనే ఇంజనీరింగ్ అధికారులపై సస్పెన్షన్ వేటు వేసినప్పుడు, ఇక్కడ నిర్మాణ దశలోనే ట్యాంక్ కూలిపోయిన ఘటనపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అధికారులు స్పష్టం చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను విస్మరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రమాదం జరిగిన సమయంలో టీడీపీ నాయకులు ఎవరూ సంఘటనా స్థలంలో కనిపించలేదని ఆయన విమర్శించారు. రైల్వే కాంట్రాక్టర్ గొడిచెర్ల చెరువుల నుంచి మట్టిని తరలించిన సమయంలో టీడీపీ నాయకులు బెదిరింపులకు పాల్పడి ఎంత వసూలు చేశారో మెరక గ్రామాల ప్రజలకు తెలుసునన్నారు. పోలవరం కాలువ నుంచి ఎన్ని క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వారు, ప్రస్తుతం అక్కడ ఎంత మట్టి ఉందో పరిశీలిస్తే కూటమి నాయకుల అవినీతి బండారం బయటపడుతుందన్నారు. పుట్టినరోజు వేడుకల నుంచి బంధువులు, పార్టీ శ్రేణులకు ఉద్యోగాలు ఇప్పించే వ్యవహారాల వరకు కాంట్రాక్టర్లతో సన్నిహితంగా మెలిగిన నాయకులు, వ్యవహారాలు బయటపడిన తర్వాత కాంట్రాక్టర్లు తమకు తెలియదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. “పిల్లి కళ్లుమూసుకుని పాలు తాగుతూ తనను ఎవరూ చూడలేదనుకోవడం లాంటిదే కూటమి నాయకుల తీరు” అని రామకృష్ణ ఎద్దేవా చేశారు.

మనసులో మాట
KANCHARLA

## ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను తెలపాలి: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్






**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, ఆగస్టు,25 , మనసులో మాట:**

ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ రాజకీయ పార్టీలను కోరారు. రాజకీయ పార్టీలతో కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక జాబితా సవరణ పై ఆయన వారాంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మ్ 6,7,8 క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పైన వాటి వివరాలు తెలియజేశారు. నియోజకవర్గాల వారీగా అభ్యంతరలేమైనా ఉంటే తెలియజేయాలన్నారు. ఈనెల 22 మరియు 23వ తేదీలలో స్వీకరించిన ఫారాలు యొక్క వివరాలను నియోజకవర్గాల వారీగా తెలియజేశారు. ప్రత్యేక జాబితా సరవణకు సంబంధించి నోటీసులు, ఇప్పటి వరకు జరిగిన వివరాలను ఆయన తెలిపారు. జారీ చేసిన 1,16,258 నోటీసులకు బిఎల్ఓ ద్వారా డాక్యుమెంటేషన్ అప్డేషన్ పూర్తి చేసినవి నేటి వరకు 51,878 ఉన్నట్టు వివరించారు. అప్డేషన్ చేయవలసివి 64,380 ఉన్నట్లు చెప్పారు. నియోజవర్గాల్లో అప్డేషన్ చేయవలసిన వారు ఇంకెవరైనా ఉంటే వారిని సత్వరమే అప్డేషన్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని పొలిటికల్ పార్టీ ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, తెలుగు దేశం పార్టీ నుండి పిఎంజె బాబు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి ఆర్. శంకరరావు, దామా మన్మధరావు, జనసేన పార్టీ నుండి భూపతి అర్జున్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నుండి ఎస్. అన్నాజిరావు, కెవిఎల్ఎస్ ఈశ్వరి, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి పి రవికుమార్, సెక్షన్ సూపర్డెంట్ ఎం జయ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం మన హక్కు – రాజకీయ స్వార్థానికి బలికావద్దు!

- **పంచాయతీల విభజనపై వ్యాజ్యాలతో అభివృద్ధికి ఆటంకం**
- **ప్రజల ఇబ్బందులపై నాయకులను నిలదీయాలి**

**రాంబిల్లి ఆగస్టు 25 మనసులో మాట**

రాజకీయ వైరాలు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరు నాయకులు న్యాయ స్థానాల్లో దాఖలు చేస్తున్న వ్యాజ్యాలతో గ్రామాల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. పంచాయతీల విభజన ప్రక్రియపై దాఖలైన వ్యాజ్యాల కారణంగా అభివృద్ధి పనులు, నిధుల వినియోగం, పాలనా ప్రక్రియలకు ఆటంకం ఏర్పడుతోందని గ్రామీణులు పేర్కొంటున్నారు. దీంతో రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల కల్పనలో జాప్యం చోటుచేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అభివృద్ధి ఆగితే నష్టం ఎవరికి?**

నాయకుల ఆధిపత్య పోరుతో చివరకు నష్టపోయేది సామాన్య ప్రజలేనని గ్రామీణులు అంటున్నారు. రాజకీయ పంతాలకు గ్రామాల అభివృద్ధిని బలిచేయకుండా ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు.

**నాయకులను నిలదీయాలి**

ప్రజా సంక్షేమాన్ని పణంగా పెట్టి వివాదాలకు దారితీస్తున్న నాయకులను ప్రజా క్షేత్రంలో నిలదీయాలని పిలుపునిస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి ఆటంకం కలిగించే చర్యలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తున్నారు.

**కేసులు ఉపసంహరించుకోవాలి**

రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, గ్రామాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కోర్టుల్లో ఉన్న వివాదాలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరుతున్నారు. అభివృద్ధి పనులు ముందుకు సాగేలా అన్ని వర్గాలు సహకరించాలని సూచిస్తున్నారు.

**పార్టీలకతీతంగా ఐక్యంగా...**

గ్రామాల అభివృద్ధి, ప్రజల హక్కుల సాధన కోసం గ్రామీణులు పార్టీలకతీతంగా ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. “మన గ్రామం - మన హక్కు” అనే నినాదంతో రాజకీయ క్రీడలకు స్వస్తి పలికి, గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నారు.

## రహదారి ఆక్రమణలు తొలగింపు సరే.. బఫర్ జోన్ అక్రమ నిర్మాణాల సంగతేంటి?

- **79 &85 వార్డులో టౌన్ ప్లానింగ్ సిబ్బంది ద్వంద్వ వైఖరి.**





**పరవాడ, ఆగస్టు 25,(మనసులో మాట)**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకల పాలెం 79 మరియు 85 వార్డులలో జీవీఎంసీ అధికారుల నిర్వాకం రెండు వార్డులకి రాజు ఒక్కడే టౌన్ ప్లానింగ్ సెక్రటరీ నవ్వుపోదురుగాక మాకేటి సిగ్గు అన్నట్టు ఉంది 79 వ వార్డులోని టౌన్ ప్లానింగ్ సిబ్బంది తీరు. మూడు రోజుల క్రితం రహదారి కి అనుకోని ఉన్న ఆక్రమణలను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా 25 సంవత్సరాల క్రితం పంచాయతీ ప్లాన్ అప్రూవ్గా ఉన్న బిల్డింగులకు కూడా ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా యుద్ధ ప్రాతిపదికన జెసిబి యంత్రంతో పదుల సంఖ్యలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది వచ్చి తొలగించారు. చిరు వ్యాపారులు చిన్న రేకు షెడ్ వేసుకుంటే అమాంతం వాలి పోయే టౌన్ ప్లానింగ్ సిబ్బందికి జీవీఎంసీ పరిధి 79 ,85 వార్డు లు లంకెలపాలెం రోడ్డుకి ఇరువైపులా పుట్పాతులు మీద నిర్మాణాలు జరిపిన కనీసం వాటి వైపు కన్నెత్తి కూడా చూడకుండా అలా అధికార నిర్మాణాలు విడిచిపెట్టి అధికారికంగా నిర్మించిన భవంతుల ముందు ఉన్న బోర్డులు గోడలు తొలగించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు ఏళ్ల తరబడి టాక్సు చెల్లిస్తూ వ్యాపారాలు సాగిస్తున్న వారు కనీసం షాపు ముందు బోర్డు కూడా పెట్టుకునే పరిస్థితి లేదు . అనధికారకంగా కాలువలు ఫుట్పాత్లు ఆక్రమించుకొని షాపులు నిర్మించుకున్న వారిని విడిచిపెట్టారు, మరియు ఏలేరు కాలువ ఆనుకొని ఉన్న బఫర్ జోన్లో ఓ అధికార పార్టీ నాయకుడు నిర్మిస్తున్న అనధికార నిర్మాణం కనిపించడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఓహో టౌన్ ప్లానింగ్ సిబ్బందికి పేదవాడు నిర్మిస్తేనే నిబంధనలు గుర్తుకు వస్తాయా.. పలుకుబడి పరపతి ఉన్నవాళ్లు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించినా పట్టించుకోరా అని లంకెలపాలెం వాసులు గుసగుసలాడుకుంటున్నారు. స్థానిక టౌన్ ప్లానింగ్ సిబ్బంది అనుసరిస్తున్న ద్వంద వైఖరిని స్థానికులు ఎండగడుతున్నారు. పరపతి ఉన్నవాళ్లు నిర్మిస్తున్న అనధికార నిర్మాణం జోలికి వస్తే తమ ఉద్యోగానికి ఇబ్బంది వస్తుందని టౌన్ ప్లానింగ్ సిబ్బంది చర్యలకు వెనకాడుతున్నారనే గుసగుసలు బహిరంగంగానే విడిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి రక్షణగా నిలవాల్సిన అధికారి పార్టీ నాయకులే కంచె చేలు మేసిన చందంలా జీవీఎంసీ ఆదాయానికి గండి కొడుతూ లంకెలపాలెం సర్వే నెంబర్ 42లో భారీ అక్రమ నిర్మాణానికి పాల్పడుతుండటం కొసమెరుపు. అనధికార నిర్మాణం పట్ల టౌన్ ప్లానింగ్ సిబ్బంది మీన మేసాలు లెక్కిస్తూ చూస్తూనే ఉన్నారు తప్ప ఎటువంటి అభ్యంతరాలు తెలుపకుండా మీన్నుకుండిపోయారు.

## అంగన్వాడి కార్యకర్తలు చిన్నపిల్లలపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టాలి





- **సమగ్ర శిశు అభివృద్ధి ఆధ్వర్యంలో**

**మునగపాక, ఆగస్టు 25, మనసులో మాట**

సమగ్ర శిశుఅభివృద్ధి అధికారిని ఇందిరా దేవి ఆధ్వర్యంలో జరిగిన జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసింది. ఎంఈఓ లు షిరిడి వేణుగోపాలరావు , బి శివ నాయుడు ,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు, సూపర్వైజర్ అన్నపూర్ణ , మరియు మీరాబాయి, రిసోర్స్ పర్సన్స్ శ్రీ వి శ్రీనివాసరావు, బి గోవిందరావు, మరియు ఎంసూరప్పారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూఅంగన్ వాడి కేంద్రం నకు వచ్చేటువంటి మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల విద్య పునాదిస్తాయి కాబట్టి ఈ స్థాయిలో ఉన్న పిల్లలకు మెదడు అభివృద్ధి 90 శాతం వరకు ఉంటుంది ఈ వయసు పిల్లలు త్వరగా నేర్చుకోగలుగుతారు శిక్షణలో నేర్చుకున్న విషయాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా వినియోగించి విద్యార్థులను పాఠశాల సంసిద్ధతకు తీర్చిదిద్దవలసిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందని తెలియజేశారు.

## శ్రీ ముసిలి తల్లి పుట్ట బంగారమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి నగదు విరాళం

- **విరాళం అందజేస్తున్న వేగి కృష్ణ సూరప్పారావు దంపతులు**



**మునగపాక, ఆగస్టు 25, మనసులో మాట**

శ్రీ ముసిలి తల్లి పుట్ట బంగారమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణం నిమిత్తం మునగపాక ఎన్టీఆర్,కాలనీ వాస్తవ్యులు వేగి దేవన్న జ్ఞాపకార్థం కుమారులువేగి కృష్ణ సూరి అప్పారావు కృష్ణవేణి దంపతులు 25677 (ఇరవై అయిదు వేల ఆరు వందల డబ్బయి ఏడు రూపాయలు, వేగి పరశురామప్పారావు నాగరత్నం దంపతులు 5555 అయిదు వేల అయిదు వందల యాభై అయిదు రూపాయలు )విరాళంగా అందజేయడం జరిగింది. అమ్మవారి ఆలయ నిర్మాణ కమిటీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. శ్రీ ముసిలి తల్లి పుట్ట బంగారమ్మ అమ్మవారి దివ్య అనుగ్రహంతో కృష్ణ మరియు పరశురాం కీ , వారి కుటుంబ సభ్యులందరికీ ఆయురారోగ్యాలు కలిగి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా వారిపై ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు

## మాకవరపాలెం గ్రంథాలయంలో మెగా జాబ్ మేళా




**మాకవరపాలెం ఆగస్టు 25 (మనసులో మాట)**

మాకవరపాలెం: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు కీయా, ఐటీసీ కంపెనీలతో పాటు పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలపై వివరాలు అందించారు.

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరై తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కంపెనీల ప్రతినిధులు అభ్యర్థుల వివరాలను పరిశీలించి, అర్హతలు మరియు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లాలం రాముతో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఇలాంటి జాబ్ మేళాలు మరిన్ని నిర్వహించాలని వారు ఆకాంక్షించారు

## షెడ్యూల్డు కులాల నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు

**శ్రీకాకుళం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25, మనసులో మాట:**

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులముల సహకార ఆర్థిక సంస్థ ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లాలోని ఎస్సీ యువతీ యువకులకు వివిధ సాంకేతిక, వృత్తి విద్యా విభాగాలలో ఉచిత శిక్షణా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంస్థ కార్యనిర్వాహక సంచాలకులు (ఈడీ) వినాయకం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కిసాన్ డ్రోన్ ఆపరేటర్, ఎలక్ట్రిక్ వెహికిల్ మెయింటెనెన్స్, మొబైల్ ఫోన్ రిపేర్, సోలార్ టీవీ ఇన్‌స్టాలర్, సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్, స్టిచింగ్ ఆపరేటర్, కంప్యూటర్ అసిస్టెంట్, టెలికామ్ కస్టమర్ కేర్, ఫుడ్ & బెవరేజ్, ఇజ్రాయెల్ హోమ్ మేడ్ హెల్పర్ తదితర 14 రకాల కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నారు. కోర్సును బట్టి 8, 9, 10, 12వ తరగతి, ఐటీఐ, డిప్లొమా, నర్సింగ్ అర్హతలు ఉండి 18 నుండి 40 సంవత్సరాలు (హోమ్ మేడ్ హెల్పర్ కోర్సుకు 2545 ఏళ్లు) ఉన్నవారు అర్హులు. 60 రోజుల నుండి 100 రోజుల వ్యవధితో ఉండే ఈ శిక్షణ పూర్తయిన వెంటనే అభ్యర్థులకు ప్రముఖ ప్రైవేటు సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. ఆసక్తి కలిగిన జిల్లాలోని అర్హులైన ఎస్సీ యువతీ యువకులు తమ దరఖాస్తులను ఆగస్టు 31, 2026 లోగా శ్రీకాకుళం కలెక్టర్ ఆఫీస్ వద్దగల తారకరామ సముదాయ భవనంలో ఉన్న జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంస్థ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. అర్హత ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలు, సందేహాల నివృత్తి కోసం కార్యాలయ ఫోన్ సంఖ్య 08942240598 నందు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

## గవర్ల అనకాపల్లిలో మదర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టేట్ కరాటే పోటీలు

- పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐ ధనుంజయరావు



**మునగపాక, ఆగస్టు 25, మనసులో మాట**

మదర్ మెమోరియల్ ఫౌండేషన్ సమర్పణలో సోటోకాన్ స్టేట్ కరాటే గ్రాండ్ ఛాంపియన్షిప్-2026 అన్నపూర్ణ కరాటే అకాడమీ సహకారంతో నిర్వహించడం జరుగుతుందని కరాటే మాస్టర్ శివ తెలిపారు. మదర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, అళ్ల వరలక్ష్మి 6వ స్మారక కార్యక్రమం సందర్భంగా నిజి సోటో ఖాన్ స్టేట్ కరాటే గ్రాండ్ ఛాంపియన్షిప్2026 నిర్వహించబడుతోంది. ఈ ఛాంపియన్‌షిప్‌కు సంబంధించిన పోస్టర్‌ను సీఐధనంజయరావు, మరియు మునగపాక ఎస్ ఐ ప్రసాద్ రావు ఆవిష్కరించారు.

యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దారుఢ్యం మరియు ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. వివిధ ప్రాంతాల నుంచి కరాటే క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు.

30 ఆగస్టు 2026 వేదిక: గవర్ల, అనకాపల్లి - తిరుమూర్తులస్వామి ఆలయం వ్యవస్థాపకులు: శ్రీనివాసరావు అల్లా

కరాటే కోచ్: శివ

సహకారం: అన్నపూర్ణ కరాటే అకాడమీ

మదర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడును.

## కుమ్మర బంజరి లో ఇంటింటికి తెలుగుదేశం

**శృంగవరపుకోట, ఆగస్టు 25: (మనుసులో మాట )**



ఇంటింటికి తెలుగుదేశం ఎస్.కోట నియోజకవర్గం కొత్తవలస మేజర్ పంచాయతీ పరిధి కుమ్మరబంజరి గ్రామం 212 బూత్ లో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి రెండేళ్ల పరిపాలన, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కోసం గుర్చి ప్రజలకు వివరించడమైనది. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్రి ఉపఅధ్యక్షుడు గోరపల్లి రాము, గ్రామ కమిటీ అధ్యక్షుడు కోరుపోలు అప్పారావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు వల్లేపు కైలాష్, యూనిట్ ఇంచార్జ్ 5 వార్డ్ మెంబర్ అప్పికొండ శ్రీనువాసరావు , టీడీపీ నాయకులు కొవ్వూరు వెంకట రావు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలవరం ఎడమ కాలువ నీటి విడుదల చారిత్రాత్మక ఘట్టం

- వచ్చే నెల 2న ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు.. పాయకరావుపేట వద్ద చంద్రబాబు చేతుల మీదుగా జలహారతి
- సీఎం పర్యటనను కూటమి శ్రేణులు విజయవంతం చేయాలి : హోం మంత్రి అనిత పిలుపు





**నక్కపల్లి, ఆగస్టు 25 (మనసులో మాట):**

పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తరలించే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. వచ్చే నెల 2వ తేదీన పాయకరావుపేట వద్ద నిర్వహించనున్న జలహారతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారని వెల్లడించారు. సీఎం పర్యటన నేపథ్యంలో సారిపల్లిపాలెంలోని హోం మంత్రి అనిత నివాసం వద్ద మంగళవారం ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. మంత్రి అనిత ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు, స్వాగత కార్యక్రమం తదితర అంశాలపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలికేలా ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. భారీగా ప్రజలను సమీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి నాయకులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల ఉత్తరాంధ్ర రైతులకు ఎంతో మేలు చేసే చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. సాగునీటి కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రైతుల కల నెరవేరబోతోందని పేర్కొన్నారు. గోదావరి జలాలు అందుబాటులోకి రావడంతో ఉత్తరాంధ్రలో వ్యవసాయ రంగానికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని జలహారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్డీఏ కూటమి నాయకులకు హోం మంత్రి అనిత పిలుపునిచ్చారు.

## ఏఈ నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్.....

- లవ్ జిహాద్, ఉగ్రవాదుల లింకులపై లోతుగా దర్యాప్తు...
- అనకాపల్లి పట్టణ పోలీసులకు బిజెపి నాయకుల ఫిర్యాదు.....



**అనకాపల్లిరూరల్, ఆగస్టు 25 (మనసులో మాట):**

కాకినాడకు చెందిన రైఫిల్ కోచ్ షేక్ సాదిక్ ఖాన్ ఉగ్రవాదులతో లింకులు ఉన్నాయని, లోతుగా దర్యాప్తు చేసి ఏఈ నూకరాజు బాధ్యత న్యాయం చేయాలని బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు. బిజెపి పట్టణ కమిటీ, గ్రామీణ కమిటీల ఆధ్వర్యంలో బిజెపి నాయకులు అనకాపల్లి పట్టణ సీఐకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ సాదిక్ ఖాన్ ఉగ్రవాదులతో లింకులు ఉన్నాయని, బాధితుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని విచారణ పరిధిని పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గం, కాకినాడలో జరిగిన సాదిక్ ఖాన్ తన స్వార్థం కోసం కుట్రలతో లవ్ జిహాద్ పాల్పడిన కారణంగా ఆత్మహత్య చేసుకున్న ఏఈ నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్రంలో లవ్ జిహాద్ కు హిందువులు బలికాకుండా చేయాలని పోలీసులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వి.నర్సింగ్ యాదవ్, కె.సన్యాసిరావు, కొండకర్ల పిఎసిఎస్ ప్రెసిడెంటు గొంతిన సాయిరాం, బీజేపీ సీనియర్ నాయకులు ఉదా రమేశ్, మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు ఓరుగంటి నాగమణి, బీజేపీ జిల్లా ఐటి సెల్ కన్వీనర్ కె సాయి రామ్ ప్రసాద్ ,బీజేపీ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ జి.శేషు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా టీడీపీ కార్యక్రమంలో పథకాలపై ప్రజల స్పందన.....

- ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో అవగాహన కల్పించండి.
- అరకు నియోజకవర్గ పరిశీలకులు బుద్ధ నాగ జగదీశ్వరరావు.





**హుకుంపేట, ఆగస్టు 25 మనసులో మాట**

హుకుంపేట మండలం గత్తుం పంచాయతీ పరిధిలోని మారుమూల చీకటిపుట్టి గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. అరకు నియోజకవర్గ పరిశీలకులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దుప్పటి ఈశ్వరమ్మ ఇంటి వద్ద నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంత వరకు అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. దీనికి ఈశ్వరమ్మ స్పందిస్తూ తనకు ఐదుగురు పిల్లలు ఉండగా నలుగురికి 'తల్లికి వందనం' పథకం అందిందని, చిన్న పిల్లవాడికి మాత్రం అందలేదని తెలిపారు. అలాగే ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వివిధ కేటగిరీల్లో పెన్షన్లు అందుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి కలిపి రూ.20 వేల ఆర్థిక సహాయం అందుతోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో తమ జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని గ్రామ ప్రజలు నాగ జగదీశ్వరరావుకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శతక బొంజు బాబు, ప్రధాన కార్యదర్శి వద్ద శ్యామ్, ఉపాధ్యక్షులు కాకర్ల సుబ్బారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు సాంబె బాబురావు, గ్రామ కమిటీ కార్యదర్శి సేదరి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.కొండలరావు, బూత్ కమిటీ కన్వీనర్ సేదరి మహేష్, కాంగ్రేగుల సత్యనారాయణ, ఎలమంచిలి బంగారాజు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA

# మెరైన్ కంట్రోల్ రూం ఏర్పాటు చేయండి: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, ఆగస్టు,25 , మనసులో మాట:**





తీర ప్రాంత భద్రతకు ఒక కంట్రోల్ రూం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మెరైన్ పోలీసు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో తీర ప్రాంత భద్రత పై మెరైన్ పోలీస్, మత్స్యశాఖ, విపత్తుల నిర్వహణ శాఖల అధికారులతో ఆయన మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 193 కిలో మీటర్లు తీర ప్రాంతం విస్తరించి ఉందని, ఇందులో 11 మండలాలు, 142 గ్రామాలు ఉన్నట్లు వివరించారు. జిల్లాలో గల తీర ప్రాంతంలో 3 మెరైన్ పోలీసు స్టేషన్లు ఉన్నాయన్నారు. ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, 172 మోటరైజ్డ్ బోట్లు ఉన్నాయన్నారు. తీర ప్రాంత పోలీసు స్టేషన్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, కాంపౌండ్ వాల్ లేదా ఫెన్సింగ్ కావాలని మెరైన్ పోలీసులు కలెక్టర్ ను కోరగా ఫెన్సింగ్ వేయమని పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు తెలియజేస్తామన్నారు. మోటరైజ్డ్ బోట్లు 1636 ఉండగా ఇందులో ఇన్స్టాల్ చేసిన బోట్లు 607 ఉన్నాయన్నారు. ఒక్కో బోటు ఖరీదు 30,500 రూపాయలని పేర్కొన్నారు. మెరైన్ పోలీసు స్టేషన్ కు ఇంటర్నెట్ సౌకర్యం అవసరం అవుతుందని మెరైన్ పోలీసు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తీర ప్రాంత ప్రజలకు, బీచ్ లకు వచ్చే పర్యాటకులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ ఉప సంచాలకులు సుమలత, ఎన్ఐసీ ఉప సంచాలకులు కిరణ్ కుమార్, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి రాము, మెరైన్ డిఎస్పీ, విశాఖపట్నం ఎస్. కిరణ్ కుమార్, బారువా, బావనపాడు, కళింగపట్నం సిఐలు రమేష్, డి. రాము, బి. ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

# జిందాల్ నిర్వాసితుల కోసం పోరాడితే అక్రమ కేసుల : ఆదాడ మోహన్

- **3,500 మంది మహిళలతో వేడుకలకు ఏర్పాట్లు.. నాలుగు కమిటీల ఏర్పాటు**
- **మహిళలకు అసౌకర్యం కలగకుండా పక్కా ప్రణాళికతో నిర్వహణ : హోం మంత్రి అనిత**

**నక్కపల్లి, ఆగస్టు 25 (మనసులో మాట) :**



మండలంలోని సారిపల్లిపాలెంలోని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నివాసం వద్ద ఈనెల 28వ తేదీన వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గం నుంచి సుమారు 3,000 నుంచి 3,500 మంది మహిళలు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి అనిత తెలిపారు. వరలక్ష్మీ వ్రత కార్యక్రమం నిర్వహణ పై హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల నాయకులతో సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు నాలుగు కమిటీలను ఏర్పాటు చేశారు. స్టేజ్, ఇన్వైటింగ్, డిస్ట్రిబ్యూషన్, ఫుడ్ కమిటీలను ఏర్పాటు చేసి ఆయా బాధ్యతలను నాయకులకు అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ వరలక్ష్మీ వ్రతం ప్రతి ఒక్కరి పండగ అని అన్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా పండగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని చేపడుతున్నామని, మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే మహిళలకు ప్రత్యేకంగా ఐడీ కార్డులు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఐడీ కార్డు ఉన్న మహిళలను మాత్రమే కార్యక్రమ ప్రాంగణంలోకి అనుమతించేలా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. మూడు పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేసి వరలక్ష్మీ వ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి అనిత పిలుపునిచ్చారు.

# నేత్రదానంతో జీవితాల్లో వెలుగులు నింపండి.. మరెందరికో చూపునివ్వండి

- **జిల్లా అంధత్వ నివారణ సంస్థ మేనేజర్ పుష్పలత**

**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25 , మనసులో మాట:**



నిరంతర అవగాహన, కార్నియా సేకరణ ద్వారా సమాజంలో అంధత్వాన్ని పారద్రోలడమే లక్ష్యంగా ముందుకు సాగాలని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ఎస్. పుష్పలత పిలుపు నిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మగటపల్లి నేత్ర శాఖ కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను మంగళవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై రెడ్ క్రాస్ కార్యాలయం నుంచి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబరు 8వ తేదీ వరకు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా కంటిచూపు మందగించిన వారికి చికిత్సలు అందించడంతో పాటు విస్తృతస్థాయిలో చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని, ప్రతి ఒక్కరూ ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు.

మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ద్వారా ఇప్పటివరకు 597 మంది మరణానంతరం నేత్రదానం చేసినట్లు వెల్లడించారు. అనంతరం రెడ్ క్రాస్ పరిపాలనా భవనం నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు నినాదాలు చేస్తూ, ప్లకార్డుల ప్రదర్శనతో నిర్వహించిన ర్యాలీ ప్రజలను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నేత్రదానంపై పాల్గొన్న సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు బి.చిన్మయరావు, పరిపాలనాధికారి ఏ.నర్సింగరావు, గుణాకరరావు, కే.సత్యనారాయణ, జి.రమణ, పి.సుజాత, బి.సతీష్ కుమార్, ఎన్. హర్షవర్ధన్ సహా యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పెషల్ క్యాంపెయిన్లలో 228 క్లెయిమ్ లు స్వీకరణ

## : తహసిల్దార్ సూర్యకాంతం

**గంట్యాడ, ఆగస్టు 25 (మనసులో మాట):**



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గంట్యాడ మండలంలో రెండు రోజులపాటు నిర్వహించిన కొత్త ఓటర్ల నమోదు ప్రత్యేక క్యాంపెయిన్ లలో 228 క్లెయిమ్ లు అందాయని, మంగళవారం గంట్యాడలో తహసిల్దార్ సూర్యకాంతం తెలిపారు. ఆగస్టు 22, 23 తేదీలలో గంట్యాడ మండల పరిధిలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ కొత్త ఓటర్ల నమోదు స్పెషల్ క్యాంపెయిన్ లు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఫారం 6 లకు సంబంధించి 202 క్లెయిమ్ లు, ఫారం 7 కు సంబంధించి మూడు క్లెయిమ్లు, ఫారం 8 కు సంబంధించి 23 వంతున మొత్తంగా 228 క్లెయిమ్ లు అందాయని తహసీల్దార్ సూర్యకాంతం తెలిపారు.

# మా సేవలను గుర్తించండి....

- **డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఉద్యోగులు**

**పాలకొండ, ఆగస్టు 25,మనసులో మాట:**




పార్వతీ పురం మాన్యం జిల్లా పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రి లో వైద్య సిబ్బంది మా సేవలను గుర్తించండి మాకు న్యాయం చేయాలని దశాబ్దాలుగా విధులు నిర్వర్తిస్తున్న మాకు రెగ్యులర్ చెయ్యాలని మంగళవారం ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణ లో ఉదయం కాంట్రాక్టు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు తో నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి పాలకొండ సి హెచ్ కిషోర్ ఫార్మాసిస్ట్ ఆధ్వర్యంలో, స్వాతి, మోహన్ పార్మసిస్టు రేడియో గ్రాఫర్ శ్రీనివాస్, జగన్మోహిని నర్సులు కమలమ్మ రునీత, సుజాత , ప్రియాంక, హెభ్సీభ, కళావతి , రాణి ఆడియో మెట్రుసియన్ స్వాతి సుబ్రహ్మణ్యం, దమయంతి ల్యాబ్ టెక్నిషియన్స్ నిరసన వ్యక్తం చేస్తున్నారు.

# ధరలు అదుపులోకి రావాలి... ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వి ఎస్ కుమార్

**పార్వతీపురం జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 మనసులో మాట :**



సామాన్య ప్రజలు పై భారం మోపే విధముగా నేడు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వి ఎస్ కుమార్ దుయ్యబట్టారు. బియ్యం, పప్పు నూనె, పంచదార ఇలా నిత్యవసర వస్తువులు ధరలు చూస్తుంటే ఇటీవల కాలంలోనే అధికమైందని ఆయన వివరించారు ముఖ్యంగా ప్రభుత్వాలు పేదలకు అనుకూలంగా ఉండాల్సింది పోయి పెత్తందారులకు వత్తాసు పలుకుతూ వాటి భారాన్ని ప్రజలపై రుద్దడం అనేది చాలా దారుణమని ఆయన విమర్శించారు ముఖ్యంగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నేటికీ ఒక్క పెన్షన్ కూడా ఇవ్వని దాఖలాలు అనేకం అలాగే పేదవాడు మరింత పేదవాడిగా ఉంటూనే ఉన్నాడు ధనవంతుడు మరింత ధనవంతుడిగా పెరుగుతూనే ఉన్నాడన్నారు. నేడు మార్కెట్లోకి వెళ్లి సామాన్లు కొనే పరిస్థితి చాలా దారుణంగా ఉంది రూపాయి పతనానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. ఒకపక్క కార్మికులకు శ్రమదోపిడే తప్ప పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని వారికి శ్రమకు తగ్గ ఫలితం దక్కలేదన్నారు. నల్ల చట్టాలు నాలుగు తెచ్చి 44 చట్టాలను వెనక్కి నెట్టడంతో మరింత కష్టకాలానికి దారితీస్తుందన్నారు. దీనిపై వామపక్ష సంఘాలు మేధావులు ఇప్పటికే ప్రభుత్వాలకు వివరించిన సంఘటనలో అనేకం. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ధరలు నియంత్రించాలని ఈ ఉద్దేశంతో సెప్టెంబర్ 1న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి లక్షలాది ప్రజలు తరలి వస్తున్నారన్నారు.

KANCHARLA మనసులోమాట
నిజమే మా ఇజం.. అదే మా ఆదర్శం.. సంచలన తెలుగు దిన పత్రిక

# సంస్కృతవాక్యరత్నా పుస్తకావిష్కరణ....

- ఫిన్ లాండ్ దేశంలో అంతర్జాతీయ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ బృందం పాల్గొంది



**పాలకొండ, ఆగస్టు 24,మనసులో మాట :**

విద్యాపరిశోధనలో భాగంగా ఫిన్ లాండ్ దేశం తుర్కు పాఠశాల లో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ బృందం సంస్కృతభాషాసప్రాహం సంద ర్భంగా శంకర రావు రచించిన సంస్కృత వాక్యరత్నాని పుకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. రచయిత బౌరోతు శంకర రావు మాటలాడుతూ సంస్కృత వాక్యరత్నాని పుస్తకం భారతీయ తత్వం నుండి పుట్టినదని. నేటి సమాజానికి ప్రతి బింబమని సంస్కృతభాషలో ఉన్న వాక్య రత్నాలను తెలుగు హిందీ ఆంగ్లభాషలో అనువదించారని అంతర్జాతీయ పుస్తకమ ని విశేషాలు వివరించారు.

# పాత మేడపర్తి లో నీటి కష్టాలు తీవ్ర రూపం దాల్చింది





- బోరు బావి మొరాయించడంతో గ్రామస్తులు విలవిలా

**అనంతగిరి ఆగస్టు 25 మనసులో మాట**

అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో పెద్దబిడ్డ పంచాయతీ పాత మేడపర్తి గ్రామంలో మంచినీటి కష్టాలు తీవ్ర రూపం దాల్చడంతో గ్రామస్తులు మంచినీటి కోసం విలవిలలాడుతున్నా రు గ్రామంలోని సుమారు 40 గిరిజన కుటుంబాలు జీవనం గడుపుతున్నారు ప్రస్తుతం గ్రామస్తులు తాగేందుకు సరైన మంచి నీరు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బంద లు పడుతున్నామరు . గ్రామానికి ఏకైక ఆధారమైన మంచి నీటి బోరు గత 6 నెలలుగారో సరిగ్గా పని చేయకపోవడం ఈ దుస్థితి నెలకొందని గ్రామస్తులు తెలిపారు గ్రామస్తులో ఒకే బోరు బావి కావడంవలన ఎక్కువ శాతం నాణ్యమైన నీరు రాకుండా అప్పుడప్పుడు బురద నీరు రావడంతో గత్యంతరం లేక తప్పని పరిస్థితుల్లో ఊట నీరే త్రాగవలసిన పరిస్థితి ఏర్పడిందని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు కలుషితమైన ఉట నీరు కాచుకొని తాగడం వలన చిన్న పిల్లలు, వృద్ధులు వాంతులు, విరేచనాలు వంటి భయంకరమైన అంటువ్యాధుల సంభవించే అవకాశాలు లేకపోలేదని ఎవరికి ఏ క్షణంలో ఏ రోగం ముంచుకొ స్తుందోనని భయాందోళన చెందుతున్నా రు తమ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానిక పంచాయతీ సెక్రెటరీ కి స్వయంగా కలిసి మొరపెట్టుకు న్న వారి నుంచి ఎలాంటి స్పందన లేకపో వడం గ్రామస్తులు మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవ దం అత్యంత బాధకరమని గ్రామస్తులు వాపోతున్నారు ఇటువంటి తరుణంలో సంబంధిత అధికారులు యుద్ధప్రాతి పదికన చర్యలు చేపట్టి పాత మేడపర్తి గ్రామ మంచినీటి సమస్య పరిష్కరించా లని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో అనంతగిరి ఎంపీడీవో కా ర్యాలయం ముట్టడించక తప్పదని వారు తెలిపారు

# సర్ ప్రక్రియ పూర్తి చేయాలి....

**పాలకొండ, ఆగస్టు 24,మనసులో మాట :**



సర్ ప్రక్రియ పూర్తి చేయాలని తాసిల్దార్ రాధాకృష్ణమూర్తి అన్నారు మంగళవారం అన్నవరం పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని పరి శీలించారు.ఓటర్ల దగ్గర నుంచి ఎన్ని ఫారాలు వచ్చాయి ఇంకా ఎన్ని రావాల్సి ఉన్నాయి అని వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఇందులో ఎటువంటి జాప్యం చేయకుండా వేగవంతంగా జరిగేలా చూ డాలన్నారు. అదేవిధంగా ఆ గ్రామంలో ఉన్న ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఎంత మంది రోగులు ఉన్నారు.ఏ వ్యాధులతో వస్తున్నారు. అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని వైద్యులను ఆదేశించారు.

# గోదావరి జలాలతో ఉత్తరాంధ్రకు కొత్త వెలుగు.. సాగుకు భరోసా

- పోలవరం ఎడమ కాలువ జలహారతి కార్యక్రమానికి సీఎం చంద్రబాబు రాక.
- ఏర్పాట్లను పరిశీలించిన హోం మంత్రి అనిత.. అధికారులకు పలు సూచనలు.



**పాయకరావుపేట, ఆగస్టు 25 మనసులో మాట:**

పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు అందించే చారి త్రాత్మక ఘట్టానికి ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తోంది. పోలవరం ఎడమ కాలువ జల హారతి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో కార్యక్ మాన్ని విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. పాయకరావుపేట మండలం సీ తారాంపురం నుంచి పీఎల్‌పురం, పాయ కరావుపేట ప్రాంతాల వరకు పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదలకు సం బంధించిన ప్రాంతాలను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు. జలహా రతి కార్యక్రమానికి చేపడుతున్న ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్య క్రమానికి వచ్చే ప్రజలు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. ఈ పరిశీలనలో అనకాపల్లి జిల్లా కలె క్టర్ విజయకృష్ణన్‌తో పాటు ఉన్నతాధికారు లు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణ, నీటి విడుదల ప్రాంతం, భద్రత, ప్రజల సౌకర్యా లు తదితర అంశాలపై హోం మంత్రి అధికా రులకు పలు సూచనలు చేశారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేయడం ఉత్తరాంధ్ర రైతాంగానికి ఎంతో మేలు చేసే చారిత్రాత్మక ఘట్టమని మంత్రి అనిత పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రైతులు ఎదురుచూస్తున్న కల సాకారం కా బోతోందన్నారు. పాయకరావుపేట నియో జకవర్గంలో సుమారు 35 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. గోదావరి జలాల రాకతో ఉత్తరాం ధ్రలో సాగు విస్తీర్ణం మరింత పెరగడంతో పాటు రైతులకు సాగునీటి భద్రత కలుగు తుందన్నారు. ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితులను ఎదు ర్కొంటున్న నేపథ్యంలో సాగునీటి లభ్యత రైతాంగానికి ఎంతో ఊరటనిస్తుందని హోం మంత్రి తెలిపారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలు అందుబాటులోకి వస్తే తాండవ, వరాహ, శారదా నదులకు కూడా నీటి లభ్యత పెరిగే పరిస్థితులు ఏర్పడ తాయని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబుని 'అపర భగీరథుడు'గా అభివర్ణించిన అనిత.. ఎన్నో సంవత్సరాలుగా సాధ్యం కాని పనిని ఆయన సంకల్పంతో సాకారం చేస్తున్నార న్నారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్ర పంట పొలాలకు చేరడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని పేర్కొన్నారు.

# క్యాస్ట్ వైజ్ గ్రామపంచాయతీ డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ పబ్లికేషన్ ....

**గంట్యాడ, ఆగస్టు 25 (మనసులో మాట):**





ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు 2026 లో భాగంగా మం గళవారం గంట్యాడ గ్రామ సచివాల యం వద్ద కులాల వారి గ్రామపంచా యతీ డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ను అధికారులు పబ్లికేషన్ చేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి కిరణ్ కుమార్ ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బూడి గాంధీ, నడుపూరు సురేష్, కునుకు శ్రీను, సచివాలయ ఉద్యోగులు, వెలుగు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధి అధికారి కిరణ్ మాట్లాడుతూ, కులాల వారి గ్రామపంచాయతీ ఓటర్ జాబితాలో కులానికి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 28 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# రూ. కోటి 83 లక్షల విలువైన 14.7 కిలోల గంజాయి హషీష్ ఆయిల్ స్వాధీనం

- ఒక మహిళ సహా ఐదుగురు అరెస్ట్
- ఆటో, రెండు బైకులు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు







**నర్సీపట్నం రూరల్, ఆగస్టు 25, (మనసులో మాట ) :**

ఒరిస్సా రాష్ట్రం నుండి మైదాన ప్రాంతాల కు అక్రమంగా తరలిస్తున్న 14.7 కిలోల గంజాయి హషీష్ ఆయిల్ ను గొలుగొండ పోలీసులు స్వాధీనం చేసుకుని ఐదుగురిని అరెస్టు చేశారు. మంగళవారం నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు విలేకరులకు వివరాలను వెల్లడించారు. ఒరిస్సా రాష్ట్రం నుండి మైదాన ప్రాంతాలకు అక్రమంగా లిక్విడ్ గంజాయి రవాణా జరుగుతున్నట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఈగల్ ఇంటెలి జెన్స్ ఇచ్చిన సమాచారంతో నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ ఆధ్వర్యంలో గొలుగొండ, కేడీపేట, నర్సీపట్నం రూరల్ ఎస్ఐలు రామారావు, రిషికేశ్వరరావు, రాజారావు సిబ్బందితో కలిసి గొలుగొండ మండలం చిన్నయ్యపాలెం శివారు ప్రాంతంలో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశారు. వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో అనుమానాస్పదంగా వస్తు న్న రెండు బైకులు ఒక ఆటోను తనిఖీ చేయగా 14.7 కిలోల హషీష్ ఆయిల్ ( లిక్విడ్ గంజాయి ) పట్టుబడింది అన్నారు. ఈ సంఘటనలో ఒక మహిళ సహా ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి హషీష్ ఆయిల్ తో పాటు ఒక ఆటో, రెండు బైకులు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. పోలీసులను చూసి ఆటో డ్రైవర్ పరారయ్యాడని, అతని కోసం గాలిస్తున్నామన్నారు. పట్టుబడిన హషీష్ ఆయిల్ విలువ సుమారు రూ. 1 కోటి 83 లక్షలు ఉంటుందని, వాహనాలతో కలిపి పోలీసులు స్వాధీనం చేసుకున్న మొత్తం ప్రాపర్టీ విలువ రూ. 1 కోటి 90 లక్షలని డీఎస్పీ తెలిపారు. పట్టుబడిన నిం దితులపై ఎన్ డి పి ఎస్ చట్టం నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి దర్యా ప్తు కొనసాగిస్తున్నామన్నారు. నిందితులు ఒరిస్సా రాష్ట్రంలోని హట్టగూడ లో లిక్విడ్ గంజాయి కొనుగోలు చేసి చెన్నై కి తర లించేలా ఏర్పాట్లు చేసుకున్నారన్నారు. లిక్విడ్ గంజాయిని ఆటోలో ఉంచి రెండు మోటార్ సైకిళ్ల పై ఇద్దరు పైలెట్లుగా వివిధ ప్రాంతాల మీదుగా నర్సీపట్నం వైపు వస్తూ చిన్నయ్య పాలెం వద్ద తనిఖీ ల్లో పట్టుబడ్డారన్నారు. ప్రస్తుతం అరెస్టు చేసిన ఐదుగురు వ్యక్తులకు గతంలో పలు గంజాయి రవాణా కేసులు ఉన్నాయని ఆయన వెల్లడించారు.

మనసులో మాట

# రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తూ రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

**పాడేరు రూరల్ ఆగస్టు 25 మనసులో మాట**

భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ నిషాంత్ టి. అధికారులను ఆదేశించారు.



మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్ నుంచి రాష్ట్ర స్థాయి రెవెన్యూ అధికారులు నిర్వహించిన వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొని జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ప్రజలకు రెవెన్యూ సేవలను పారదర్శకంగా, జవాబుదారీతనంతో, నిర్ణీత సమయంలో అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

జిల్లాలోని మొత్తం 1,400 గ్రామాల్లో మూడు విడతలుగా రీసర్వే ప్రక్రియ చేపడుతున్నామని, ఇప్పటికే మొదటి విడత సర్వే పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. రీసర్వేను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు వాటి భద్రతకు డిజిటలైజేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ, అసైన్డ్ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పట్టాదారు పాసుపుస్తకాల్లో నమోదైన తప్పులను సరిదిద్ది రైతులకు సకాలంలో పాసు పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మ్యుటేషన్లు, ఆర్ఓఆర్ ప్రక్రియలను ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందిస్తున్న రెవెన్యూ సేవలపై ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ ద్వారా సంతృప్తి స్థాయిని నిరంతరం సమీక్షించి, అవసరమైన చోట సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా అధికారులు బాధ్యతతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు, మండల రెవెన్యూ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దూబ రాంబాబుకు ప్రతిష్ఠాత్మక డాక్టరేట్ ప్రధానం చేసిన ప్రముఖులు

**పాలకొండ, ఆగస్టు 24,మనసులో మాట :**



మానవత్వం పరిమళించే మంచి మనిషి, నిష్కలంక హృదయుడు,నిస్వార్థపరుడు, నిజాయితీ కలిగిన మానవతా మూర్తి,మానవత్వానికి మరో రూపం, ధాతృత్వం కలిగిన దాన కర్ణుడు, ఆపదలో ఉన్నవారు అన్నా అని పిలిస్తే నేనున్నాను అనే భరోసా కల్పించే బాంధ వ్యుడు, నిబద్ధత కలిగిన నిస్వార్థ పరుడు,నిరంతర శ్రామికుడు,నిత్య కృషీవలుడు ఇన్ని మంచి సుగుణాలు కలిగిన వ్యక్తి మనదూబరాంబాబు.ఈయన డాక్టర్ ఎన్.టి.ఆర్ వైద్యా సేవ సంక్షేమ పథకం లో విజయనగరం, పార్వ తీపురం జిల్లాల మేనేజర్ గా పేద ప్రజలకు సేవలు అందిస్తున్న వ్యక్తి దూబ రాంబాబు.ఈయన ఎక్కడ పని చేస్తే అక్కడ తన కంటూ ఒక గుర్తింపు సంపాదించి ఆ జిల్లా అధికారులు దగ్గర మన్ననలతో పాటుప్రశంసలు పొంది జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా అవార్డులు పొందడం అయనకి అనవాయితీగా వస్తుంది. స్వశక్తిగా ఎదుగు తున్న దూబ రాంబాబు ఎన్నో అవార్డులు అయనను వెతుకు కుంటూ ఆయన చెంతకు చేరి వాటి విలువలను మరంతా పెంచి కున్నయి. 80 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఈయన చేసిన సేవలను కొనియాడుతూ అమెరికాకు చెందిన 'దే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ కి చెందిన ఛాన్స్ లర్ డాక్టర్. అమోస్ చేతులు మీదుగా మంగళవారం విశాఖపట్నం ఉన్న పబ్లిక్ లైబ్రరీ హాల్ లో డాక్టరేట్ అవార్డు ప్రదానంతో పాటు సాలువ తో సన్మానం చేసి ఆయన సేవలను కొనియాడారు.రాంబాబు కి డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా ఉందని అయన కుటుంబ సభ్యులు , స్నేహితులు, అభిమానులు, శ్రీ విజయ మల్టీ హాస్పిటల్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# గోమాతకు శస్త్రచికిత్స.. వింత దూడకు జన్మనిచ్చిన గోమాత......

- **ఆవుకి ప్రాణాపాయం నుండి కాపాడిన డాక్టర్ కిరణ్ కుమార్**







**టెక్కలి, ఆగస్టు 25 (మనసులో మాట) :**

కోటబొమ్మాళి మండల కేంద్రంలో నిమ్మాడ పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్ సోమవారం అర్ధరాత్రి ప్రసవ వేదనతో బాధపడుతున్న గోమాతకు శస్త్ర చికిత్స చేయగా మృతి చెందిన వింత దూడ జన్మించింది. ఆవు ప్రాణాపాయం నుండి బయటపడింది. వివరాల్లోకి వెళితే.. కవిటి మండలం శవసానపుట్టుగ గ్రామానికి చెందిన రైతు ఈగల త్రినాథకు చెందిన నిండు చూలు ఆవు సోమవారం ఉదయం నుంచి ప్రసవ వేదనతో ఇబ్బంది పడుతుండగా, గ్రామంలో ఉన్న సిబ్బంది మధ్యాహ్నం వరకు సాధారణ ప్రసవానికి ప్రయత్నించారు. ఫలితం లేకపోవడంతో పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్ ను సంప్రదించారు. అనంతరం ఆవును రాత్రి 10 గంటల సమయంలో కోటబొమ్మాళికి తరలించారు. పశువైద్యాధికారి కిరణ్ కుమార్ ఆవుని పరీక్షించి ఆవు గర్భంలో తల లేని దూడ ఉన్నట్లు గుర్తించారు. దూడ పరిమాణం, బరువు ఎక్కువగా ఉండటంతో పాటు అప్పటికే అది మృతి చెందినట్లు నిర్ధారించారు. సాధారణ ప్రసవానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో రైతు సమ్మతితో రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున 1 గంట వరకు శస్త్రచికిత్స నిర్వహించి వింత దూడను బయటకు తీశారు.

**నాలుగు కళ్లతో వింత ఆకారం:**

బయటకు తీసిన దూడకు తల లేకపోయినప్పటికీ ఒక మెడ, రెండు చెవులు, ఎముకలు అతుక్కుని ఉన్నాయి. నాలుగు కళ్లతో పాటు అధికంగా రోమాలు ఉండటం విశేషంగా కనిపించింది. ఇలాంటి పరిస్థితిలో పుట్టిన దూడను వైద్య పరిభాషలో 'ఎసెఫాలిక్ ఫీటస్' లేదా 'ఫీటల్ మాన్‌స్టర్' అని పిలుస్తారని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు గర్భస్థ పిండం అభివృద్ధి చెందుతున్న సమయంలో ఏర్పడే జన్యుపరమైన అభివృద్ధి లోపాల కారణంగా ఇలాంటి అసాధారణ పిండాలు ఏర్పడే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. సకాలంలో శస్త్రచికిత్స నిర్వహించడం వల్ల ఆవు ప్రాణాపాయం నుంచి బయటపడిందని అన్నారు. ప్రస్తుతం ఆవు ఆరోగ్యంగా ఉంది. దీంతో రైతు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# చీడివలస లో ఎల్ నినో ప్రభావం మీద అవగాహన సదస్సు

**శృంగవరపుకోట, ఆగస్టు 25: (మనసులో మాట )**



కొత్తవలస మండలంలోని చీడివలస గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కే వి రామ్ ప్రసాద్ అధ్యక్షతన ఎల్ నినో ప్రభావం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డా జి జోగి నాయుడు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన ఈ సంవత్సరం వ్యవసాయానికి సాగునీటి సమస్య ఉంది అని , తక్కువ నీటి వినియోగం ఉన్న పంటలను రైతులు సాగు చేసుకోవాలని తెలిపారు, రీజనల్ రీసెర్చ్ సెంటర్ అసోసియేట్ డైరెక్టర్ సిహెచ్ ముకుంద రావ్ మాట్లాడుతూ వీలైనంత వరకు రైతులు అపరాల సాగు చేయాలని తెలిపారు, డాట్ కోఆర్డినేటర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ వెద పద్ధతి వరి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె మహారాజన్, సహాయ వ్యవసాయ సంచాలకులు కొత్తవలస బి భానులత శాస్త్రవేత్తలు డా తేజేశ్వర రావు, డా స్వాతి రైతులు పాల్గొన్నారు.

# వేతనదారుల హాజరు సంఖ్యను పెంచాలి

## : డ్వామా పిడి శారదా దేవి

**గంట్యాడ, ఆగస్టు 25 (మనసులో మాట):**



వి బి జి రాంజీ పథకం పనులకు సంబంధించి వేతన దారుల సంఖ్యను పెంచాలని, మంగళవారం గంట్యాడ లో డ్వామా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శారదా దేవి సూచించారు. గంట్యాడ మండల పరిషత్ కార్యాలయంలో వి బి జి రాంజీ పథకం సిబ్బందితో ప్రత్యేక సమావేశం జరిపి పలు విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా డ్వామా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శారద దేవి మాట్లాడుతూ, పనులకు ఎక్కువ మంది వేతనదారులు హాజరయ్యే విధంగా వారిని మొబలైజ్ చేయాలని సూచించారు. నీటి భద్రతకు సంబంధించిన పనులు ఐడెంటిఫై చేసి పనుల సంఖ్యను పెంచాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో ఆర్ వి రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు

# లైంగికంగా వ్యాపించే వ్యాధులపై అవగాహన...





**పాలకొండ, ఆగస్టు 24, మనసులో మాట:**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్, టు ఏపీశాక్ పార్వతీపురం మన్యం జిల్లా ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. అప్పారావు అధ్యక్షతన ఎయిడ్స్, లైంగిక వ్యాధుల వ్యాప్తిపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్, లైంగిక వ్యాధుల వ్యాప్తిపై విద్యార్థులు అవగాహన పెంచుకొని క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవరుచుకొని చెడు అలవాట్లకు లోను కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ గా హాజరైన ఏపీశాక్ ప్రతినిధి ఈ. జగదీష్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి, లైంగిక వ్యాధులు వ్యాప్తికి గల కారణాలు వాటి వలన కలుగు దుష్పరిణామాలు సవివరంగా తెలిపారు. అలానే హెచ్ఐవి ప్రమాదాన్ని అంచనా వేయడానికి నాకో వారు సూచించిన క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా లభించిన ప్రశ్నలను విద్యార్థులు చేత చేయించి సమాధానాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ వి.ప్రభాకరరావు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డా. బి .రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి. ప్రభాకరరావు, అర్థశాస్త్ర విభాగాధిపతి డా.ఎస్. జగన్ మోహన రావు, ఏపీశాక్ సిబ్బంది కె. అప్పన్న , జి. శ్రీనివాసరావు ఇతర ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా దర్శనం.. సంచలన తెలుగు దిన పత్రిక

# నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి....

**కోటవురట్ల (మనసులో మాట) జులై 25:**



నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని స్థానిక పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీనారాయణ ఆదేశించారు. మంగళవారం స్థానిక ఏడీ కార్యాలయంలో మాకవరపాలెం,కోటవురట్ల మండలాలకు చెందిన పశు వైద్య అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. లంపీ స్కిన్ డిసీజ్ నివారణ టీకాల కార్యక్రమం ఈ నెలాఖరుతో పూర్తి చేయాలన్నారు. పశువులకు సోకే వ్యాధులపై పాడి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పశు పోషణలో మెళకువలు వివరించాలన్నారు. అధిక పాల దిగుబడికి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేయాలన్నారు. ఎల్ నినో నేపాథ్యంలో పాడి రైతులకు ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# ప్రకృతివ్యవసాయం ఎంతో లాభదాయకం: రీజినల్ తేమోటిక్ లీడ్ ప్రకాష్





**గంట్యాడ, ఆగస్టు 25 (మనసులో మాట):**

ప్రకృతి వ్యవసాయం బహు లాభదాయకమని, మంగళవారం గంట్యాడలో ప్రకృతి వ్యవసాయం రీజనల్ తెమోటిక్ లీడ్ కే ప్రకాష్ అన్నారు. గంట్యాడ వ్యవసాయ మండల కార్యాలయం వద్ద బి ఆర్ సి ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం పాయింట్ పర్సన్స్ కి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రకృతి వ్యవసాయం రీజినల్ తెమెటిక్ లీడ్ ప్రకాష్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత, రైతులకి ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్స్ ని ఎ విధం గా రైతులకి అందుబాటులో ఉంచాలి, ప్రసుతం వున్న ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయం గా రైతులు పంటలు ఏ విధం గా పండించాలన్న అంశాలపై పాయింట్ పర్సన్స్ కి అవగాహనా కల్పించారు. రైతులకు అవసరమైన ఇన్పుట్ ని అందుబాటులో ఉంచాలన్నారు. బి ఆర్ సి పాయింట్ పర్సన్స్ అందరూ వ్యాపార వేత్త గా ఎదగాలని సూచించారు. గంట్యాడ మండల వ్యవసాయ అధికారి శ్యాం కుమార్ మాట్లాడుతూ, రైతులకు సమయానికి ప్రకృతి వ్యవసాయ ఉపకారణాలు పంటలకి తగిన విధం గా అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఎగ్జిక్యూటివ్ స్వాతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# టెక్కలిలో ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలం

**టెక్కలి, ఆగస్టు 25(మనసులో మాట) :**

ఎక్సైజ్ నేరాలకు సంబంధించి పట్టుబడిన వాహనాలను ఈ నెల 27న వేలం వేయనున్నట్లు టెక్కలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు తెలిపారు.

ఈ వేలం గురువారం ఉదయం 12 గంటలకు టెక్కలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయం వద్ద అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనదలచిన ఔత్సాహికులు రూ.1,000 దరఖాస్తు రుసుము చెల్లించి పాల్గొనవచ్చని తెలిపారు. వేలం ప్రక్రియ అనంతరం దరఖాస్తు రుసుమును తిరిగి వాపసు చేస్తామని వెల్లడించారు.

వేలంపాటలో ప్రభుత్వంచే నిర్ణయించిన కనీస ధర కంటే ఎక్కువగా పాట పాడాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. వాహనం దక్కించుకున్న వేలం పాటదారుడు తాను పాడిన మొత్తానికి అదనంగా 18 శాతం రుసుముతో కలిపిన మొత్తం మొత్తాన్ని వెంటనే కార్యాలయంలో చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం టెక్కలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయాన్ని సంప్రదించాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ సూచించారు.

# గన్నెలలో నిర్వహించినప్రజా సమస్యల పరిష్కార వేదికలో 64 అర్జీలు స్వీకరణ

- **జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ**

**అరకులోయ, ఆగష్టు 25 (మనసులో మాట):**



అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ మండలంలోని గన్నెల స్వర్ణ గ్రామ సచివాలయ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిషాంతి. టీ ఆదేశాలు మేరకు ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామంలోని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునివాటికి త్వరితగతిన పరిష్కారం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని జిల్లా జాయింట్ తిరుమణి శ్రీపూజపేర్కొన్నారు.మంగళవారం గన్నెల స్వర్ణ గ్రామంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సమస్యల స్వీకరణ కొరకు గ్రామస్తులనుండి అర్జీలను స్వీకరించారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో రెవిన్యూ తాగునీరు రహదారులు పాఠశాల, అంగన్వాడి భవనా లు,విద్యుత్, డ్రైనేజీ, పింఛన్లు ఇతర వ్యక్తిగతసంక్షేమ పథకాలకు సంబంధించిన అర్జీలను అధికారులకు సమర్పించారు. గ్రామ స్థాయిలో వచ్చిన అర్జీలు త్వరితగా ఫీల్డ్ స్థాయి లో పరిశీలించి పరిష్కారించాలని,స్కూల్, అంగన్వాడీ భవనాలకు సంబందించిన పనులు ఏ స్థాయిలో పరిశీలించి నివేదిక సిద్ధం చేసుకోవాలని మిగిలిన శాఖలు స్వీకరించిన అర్జీలను వెంటనే పరిశీలించి, సంబంధిత శాఖలఅధికారులసమన్వయంతో సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తారని తెలిపారు. మొదటిరోజు వచ్చిన అర్జీలు రెండోవ రోజు జరగబోయే పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో పరిస్కరం చూపేవిదంగా తెలియజేస్తారని వివరించారు .చదువుకున్న యువత స్వయం ఉపాధి స్కిల్ కు సంబందించిన ఉపాధి వైపు మొగ్గు చూపాలని ప్రభుత్వం విద్య అర్హతను బట్టి శిక్షణలు తీసుకొని ఉపాధి పొందాలని తెలిపారు.గన్నెలగ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలందరూ ఈఅవకాశాన్నిఉపయోగించుకునితమసమస్యలపైవినతిపత్రాలు అందజేయాల్సిందిగా తెలిపారు.ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఆర్డిఓ భుజంగరావు, ఐటీడీఏ ఏపిఓ ఎం వెంకటేశ్వరావు, డీపీఓ కె. పి. చంద్ర శేఖర్,డిఇఓ,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పి బి కె పరిమళ, పీడీ డిఆర్డిఏ, ఏడి సర్వే, డిఎల్పిఓ పి. ఎస్. కుమార్,డిఎం అండ్ హెచ్ ఓ రియాజ్బైగ,డిసిహెచ్ఎస్,అదనపు డిఎంహెఓ,పిడీ ఐసీడిఎస్, జిల్లా అటవీ శాఖఅధికారి ఉమామహేశ్వరీ,స్వర్ణ గ్రామ నోడల్అధికారిసత్యనారాయణ,ఈఈ ఆర్ డబ్ల్యు, ఈఈ పిఆర్, డిఎం ఆర్టీసి, డి ఎం సివిల్ సప్లై, జిల్లా మలేరియా అధికారి,వ్యవసాయ,ఉద్యానవన శాఖ అధికారులు, మండల్ తాహశీల్దార్, ఎం పిడిఓ, పోలీస్ ఇతర జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతే ముఖ్యం: పాఠశాలల విద్యుత్ సమస్యలపై విద్యాశాఖ దృష్టి

- **జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ రావు**

**పార్వతీపురం జిల్లా ప్రతినిధి ఆగష్టు 25 మనసులో మాట :**

పాఠశాలల్లో విద్యుత్ భద్రతపై ఏపీఈపీడీసీఎల్ అధికారులతో కలసి సమగ్ర తనిఖీలు చేపట్టనున్నట్లు పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ రావు తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు విద్యార్థులు, సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ప్రమాదకర పరిస్థితుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో భాగంగా దెబ్బతిన్న లేదా వంగిన విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న తీగలు, పాఠశాల భవనాలు, ఆట స్థలాల మీదుగా వెళ్లే ఓవర్ హెడ్ లైన్లతో పాటు అంతర్గత వైరింగ్, స్విచ్ బోర్డుల లోపాలను అధికారులు ప్రత్యేకంగా పరిశీలిస్తారు.

అలాగే 3ఫేజ్ విద్యుత్ సరఫరా లేదా సామర్థ్యం పెంపు అవసరమున్న పాఠశాలలను గుర్తించి నివేదికలు రూపొందిస్తారు. ఈ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి ప్రమాదకర పరిస్థితులను వెంటనే సరిచేయాలని జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు మరియు డెప్యూటీ ఈఓలను ఆదేశించారు. 0 లక్ష్యంతో అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని, విద్యుత్ సమస్యలకు సంబంధించి ఏపీఈపీడీసీఎల్ (ఎస్ఈ) అధికారులను 7382585443 నంబరులో సంప్రదించవచ్చని తెలియజేశారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో మేయర్ పదవికి డైరెక్ట్ ఎన్నికలు : మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

- **భోగాపురం ఎయిర్పోర్ట్ ను జీవీఎంసీలో విలీనం ప్రతిపాదన..**

**ఎన్ ఏ డి ,మనసులోమాట ఆగస్టు 25:**



రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో మేయర్ పదవికి ప్రత్యక్ష (డైరెక్ట్) ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనివల్ల నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

మంగళవారం ఎంవీపీలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన జీవీఎంసీ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలను వెల్లడించారు. నెల్లిమర్ల ఎమ్మెల్యేతో చర్చించి భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రాంతాన్ని కూడా జీవీఎంసీ పరిధిలో విలీనం చేసే ప్రతిపాదన పై ఆలోచిస్తున్నట్లు చెప్పారు.

జీవీఎంసీ పరిధిలోని ప్రస్తుత 98 వార్డులను 120 వార్డులుగా పెంచే ప్రక్రియపై క్షేత్రస్థాయి పరిశీలన జరుగుతోందని తెలిపారు.

భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం, పద్మనాభం, భీమిలి (రూరల్), పెందుర్తి నియోజకవర్గంలోని మండలాలను జీవీఎంసీలో విలీనం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ నాలుగు మండలాల పరిధిలో మొత్తం 79 గ్రామ పంచాయతీలు (ఆనందపురం26, పద్మనాభం22, భీమిలి 16, పెందుర్తి15) ఉన్నాయని, వీటిని జీవీఎంసీ పరిధిలోకి తీసుకురావడంపై స్థానిక నాయకులతో చర్చించి ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.

విలీన ప్రక్రియ కోసం ఈ రోజు నుంచే గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలను ప్రభుత్వానికి పంపనున్నట్లు స్పష్టం చేశారు. విలీనం వల్ల గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కోల్పోకుండా ప్రత్యేక నిధులు, పన్నుల మినహాయింపు లేదా వెసులుబాటు కల్పించాలని కోరతామన్నారు. నాలుగు మండలాల విలీనంపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ముఖ్యమంత్రికి ఏడాది క్రితమే లేఖలు అందించామని, ప్రభుత్వం కూడా సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినట్లు వెల్లడించారు. సెన్సస్ నిబంధనలు, డిలిమిటేషన్, కోర్టు కేసుల కారణంగా ఎదురవుతున్న సాంకేతిక సమస్యలపై లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నామని, న్యాయపరమైన అడ్డంకులు అధిగమించి త్వరలోనే సజావుగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని ధీమా వ్యక్తం చేశారు. విశాఖ అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని, జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కూటమి భారీ మెజార్టీతో కైవసం చేసుకుంటుందని గంటా ధీమా వ్యక్తం చేశారు.

మనసులోమాట KANCHARLA

# హోంగార్డ్ లకు హెల్త్ కార్డ్స్ అందజేత- విజయనగరం జిల్లా ఎస్పీ దామోదర్





**విజయనగరం, ఆగస్టు 25 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**

జిల్లా పోలీసుశాఖలో క్రియాశీలకంగా పనిచేస్తున్న హోం గార్డులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తక్కువ వ్యయంతో కార్పొరేట్ వైద్యం అందించేందుకు పట్టణంలోని శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపినట్లు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మంగళవారం తెలిపారు. ఈ చర్యలు ఫలితంగా పట్టణం లోని శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎం.డి. ప్రముఖ ఆర్థో సోషలిస్ట్ డా. అక్కేన శ్రీరామ్మూర్తి పోలీసుశాఖపై అభిమానంతో హోం గార్డ్స్ కు హెల్త్ కార్డ్స్ ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. హోం గార్డ్స్ లేదా వారి కుటుంబ సభ్యులు ఎవరైనా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడినట్లయితే వారికి కేవలం రూ.100/ల రిజిస్ట్రేషన్ రుసుంతో స్పెషలిస్ట్ డాక్టర్స్ కన్సల్టేషన్ ఇవ్వనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. స్పెషలిస్ట్ వైద్యుల పరీక్షల అనంతరం వారికి నిర్వహించే ఎక్స్ రే, ల్యాబ్ టెస్ట్స్ ఉచితంగాను, ఎం.ఆర్.ఐ., సిటి బ్రెయిన్, ఎండోస్కోపిక్, అబ్డామినల్ స్కాన్ లను 50శాతం రాయితీతో నిర్వహిస్తారన్నారు. అత్యవసర వైద్య సేవలను హోం గార్డ్స్, వారి కుటుంబ సభ్యులకు అన్ని వేళల్లో (24గంటలు) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందిస్తారన్నారు. ఆసుపత్రిలో ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, న్యూరో సర్జరీ, న్యూరాలజీ, చెవి, ముక్కు, గొంతు, యురాలజీ, కంటి, డెంటల్, ప్లాస్టిక్ సర్జరీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపిక్, డయాలసిస్, గైనికాలజీ, జనరల్ సర్జరీ, లేజర్ సర్జరీ నిపుణులు అందుబాటులో ఉండి, వైద్య సేవలు అందించనున్నారు. హోం గార్డ్స్ కు హెల్త్ కార్డ్స్ ను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపీఎస్ గారు జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. హోం గార్డ్స్ కు హెల్త్ కార్డ్స్ అందించుటకు ముందుకు వచ్చిన ఆర్థో స్పెషలిస్ట్ డా. అక్కేన శ్రీరామ్మూర్తి, శ్రీమతి లక్ష్మీ శ్రీరామ్మూర్తి, డా. మాధురి సుధ లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. అక్కేన శ్రీరామ్మూర్తి, శ్రీమతి లక్ష్మీ శ్రీరామ్మూర్తి, డా. మాధురి సుధ, డా.రాజేష్, జోషి (హెచ్.ఆర్), ఆసుపత్రి సిబ్బంది, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆర్.రమేష్ కుమార్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, హోం గార్డ్స్ పాల్గొన్నారు.

# జాంబవ భవన నిర్మాణానికి 35వేలు విరాళం



**చోడవరం, ఆగస్టు 25, (మనసులో మాట)**

పట్టణంలో స్థానిక కోపరేటివ్ కాలనీలో జరిగిన మాదిగ ఉద్యోగ సమైక్య సమావేశంలో జాంబవ భవన నిర్మాణానికి అనకాపల్లి జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఎం ఈ ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు, చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ పులగుజ్జుల రమణ జాంబవ భవన నిర్మాణం కోసం 35వేలు విరాళం ఎంఇఎఫ్ అనకాపల్లి జిల్లా కార్యవర్గానికి మంగళవారం అందించారు.ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య తరఫున ఆయన సాలువా తో సత్కరించారు. జాంబవ భవన నిర్మాణం కోసం ముందుకు రావడం చాలా సంతోషమని ప్రతి మాదిగ ఉద్యోగి ఆయనను ఆదర్శంగా తీసుకొని జాంబవ భవన నిర్మాణానికి ముందుకు రావాలని మాదిగ ఉద్యోగుల సమైక్య అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు నీటి పల్లి ముత్యాలరావు, మాజీ అనకాపల్లి జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కండెల్లి వెంకట్రావు మాజీ జిల్లా కోశాధికారి పెదమట్ల తాతాజీ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాసరావు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కొత్తల ఈశ్వరరావు కోరారు ఈ సందర్భంగా పులగుజ్జుల రమణను ఘనంగా సత్కరించారు.

# అమూల్య శ్రీకృష్ణ ప్రియ జన్మదిన వేడుకలలో ద్వారపురెడ్డి....

- **భారీగా హాజరైన బిజెపి శ్రేణులు...**



**అనకాపల్లి రూరల్, ఆగస్టు 25 (మనసులోమాట):**

బిజెపి అటల్జీ మండల్ ఐటీ సెల్ కన్వీనర్ ఆదారి కృష్ణ మౌనిక దంపతుల కుమార్తె అమూల్య శ్రీ కృష్ణప్రియ జన్మదిన వేడుకలలో అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బొడ్డేడ నాగేశ్వరరావు ముఖ్యంగా వక్తలుగా హాజరయ్యారు. రాష్ట్రంలో పేరొందిన నూకాంబిక అమ్మ వారు ఆలయ సమీపంలోఅట్టహాసంగా జరిగిన జన్మదిన వేడుకలలో పరమేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొని అమూల్య శ్రీ కృష్ణప్రియను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో దాడి వీరునాయుడు స్వామి, మారిశెట్టి భాస్కరరావు, కొమ్మనాపల్లి సన్యాసిరావు, కాసర్ల పవన్, భానుమతి, ఒరుగంటి నాగమణి, కనకమహాలక్ష్మి, నాగేశ్వరి శేషు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తురువోలు లో ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం

- **0-6 ఏళ్ల పిల్లల పోషణ, భద్రత, రక్షణపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ**



**చీడికాడ, ఆగస్టు 25, (మనసులో మాట)**

జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండలంలో తురువోలు హైస్కూల్లో జరుగుతున్న పేస్2 మూడు రోజులుగా జరుగుతున్న శిక్షణ తరగతులు మంగళవారం ముగిసాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి సుకుమార్ మాట్లాడుతూ పుట్టినప్పటి నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లల యొక్క పోషణ, భద్రత, రక్షణ అనే అంశంపై అంగన్వాడీ కార్యకర్తలందరికీ ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మాడుగుల ఐసిడిఎస్ పివో జి ఎర్రయమ్మ సూపర్వైజర్ పి చిన్నమ్మలు మండల విద్యాశాఖ అధికారి బీవీ రమణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ సీనియర్ ఉపాధ్యాయులు జీపీపి నాయుడు డి ఆర్ పి లు కె కాసుబాబు కె సురేష్ గౌరీ శంకర్ అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు

# మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించి, దేశ పాలనలో మార్పు తీసుకురావాలి..

- **సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ జయప్రదం చేయండి**



**ఎన్ ఏ డి , మనసులోమాట,ఆగస్టు 25:**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గద్దె దించి, దేశ పాలనలో మార్పు తీసుకురావాలని డిమాండ్ తో సెప్టెంబర్ 1న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం మన్మధరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఉదయం పూర్ణ మార్కెట్ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద చలో ఢిల్లీ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ హటావో, దేశ్ కి బచావో నినాదంతో సిపిఐ జాతీయ సమితి పిలుపునిచ్చిందని తెలియజేశారు. మోడీ సర్కార్ దేశంలో పాలన పగ్గాలు చేపట్టి 12 ఏళ్ల అవుతుందని ప్రజలు, రైతులు, కార్మికులు, యువజన, విద్యార్థులు, మహిళలు సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని తెలిపారు. ఈ 12 ఏళ్లలో అదానీ అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు, పారిశ్రామికవేత్తల ప్రయోజనాలు కాపాడేందుకే మొగ్గు చూపుతొందని విమర్శించారు. ప్రజల సంపదతో నిర్మితమైన ప్రభుత్వ రంగ పరిశ్రమలైన రైల్వే, ఓడ రేవులు, స్టీల్ ప్లాంట్, విమానాలు, ఖనిజాలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ వంటి రంగాలను కారు చౌకగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ముగ్గు చూపుతోందని, ఇది ముమ్మాటికీ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడమే కాక, దేశద్రోహ చర్యని ధ్వజమెత్తారు. దేశంలో 90 శాతంగా ఉన్న శ్రామిక ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు సేవలో తరిస్తుందన్నారు. దేశంలో ధరల పెరుగుదల, నిరుద్యోగం పెరగడం, ప్రజలకు విద్య ,వైద్యం అందని ద్రాక్షగా మారడం, శ్రామికులు కొనుగోలు శక్తి పడిపోవడం , దళితులు మహిళలు, మైనారిటీలు ఆదివాసీలపై దాడులు వంటి సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందని తెలిపారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో ఏ ప్రధాన మంత్రి తిరగనన్ని విదేశీ పర్యటనలు మోడీ జరిపారని, దీనికి వేల కోట్ల రూపాయలు నిధులు వెచ్చించారని అంటూ ఒక్క 2025 సంవత్సరంలోనే విదేశీ పర్యటనలకి 185 కోట్లు ఖర్చు పెట్టారని విమర్శించారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ప్రజలకు డబ్బులు పంచే సంస్కృతి పోవాలని, బ్యాలెట్ ద్వారానే ఓట్లు వేయించుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో మేస్త్రీలు బి సాంబయ్య, జి సూరిబాబు, ఎం శ్రీనివాసరావు, ఏ పైడిరాజు, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు ను విజయవంతం చేయండి : ఎల్ సత్యారావు




**శృంగవరపుకోట, ఆగస్టు 25: (మనుసులో మాట )**

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు ని విజయవంతం చేయండి జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ ఎల్. సత్యారావు. అయిన మాట్లాడుతు విజయనగరం జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ని ఈ నెల 27 వ తేదీన పాఠశాల స్థాయి లో జరుగుతుందని కన్వీనర్ ఎల్. సత్యారావు తెలిపారు.విద్యార్థులు లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, సైన్స్ టెంపర్ ని పెంపొందించడానికి ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. మండలం లో 5 ప్రభుత్వ, 4 ప్రైవేటు పాఠ శాలలు పాల్గొంటున్నాయి తెలిపారు. పాఠశాల స్థాయి లో ప్రభుత్వ , ప్రైవేట్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, సైన్స్ టీచర్స్ ప్రోత్సాహం తో టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయాలని తెలిపారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన బొడ్డేడ ప్రసాద్

**మునగపాక, ఆగస్టు 25, మనసులో మాట**



తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం అనంతరం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వై.యస్.జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ , మునగపాక పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థలు ఎన్నికలపై చర్చించినట్లు తెలిసింది.

## మెప్మా ఆర్పీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి..

- ఏపీ మెప్మా ఆర్.పి ఉద్యోగుల సంఘం (సిఐటియు) డిమాండ్

**ఎన్ ఏ డి, మనసులోమాట,ఆగస్టు 25:**



మెప్మా ఆర్పీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ మెప్మా ఆర్.పి ఉద్యోగుల సంఘం( సిఐటియు) నేతలు డిమాండ్ చేశారు. మెప్మా ఆర్పీ ఉద్యోగుల 3నెలల బకాయి జీతాలు చెల్లించాలని, పనికి తగ్గ వేతనం పెంచాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు.

కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మెప్మా ఆర్పీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల కోసం గాంధీ విగ్రహం వద్ద నిరసనకు దిగాల్సిన పరిస్థితి రావడం బాధాకరం అన్నారు.

కనీస వేతనం రూ.26,000 అమలు చేసి, జీతాలు సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్పీలపై రాజకీయ వేధింపులను తక్షణమే ఆపాలన్నారు. అవసరం లేని యాప్‌లు, అదనపు ఆన్‌లైన్ పనులను రద్దు చేసి ఆర్పీలకు పని ఒత్తిడిని తగ్గించాలని కోరారు. సచివాలయ ఉద్యోగులు చేయాల్సిన పనులను ఆర్పీలపై మోపడం సరికాదన్నారు.

లాగిన్‌లు నిలిపివేసిన ఆర్పీలకు వెంటనే లాగిన్ సౌకర్యం కల్పించాలన్నారు. లాగిన్‌లు ఆపడం ద్వారా వారి విధులను, ఉపాధిని అడ్డుకోవడం తగదని చెప్పారు. ఆర్పీల సేవలను ప్రభుత్వం గుర్తించాలన్నారు. పట్టణ పేదల సంక్షేమం, మహిళా సంఘాల బలోపేతం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వారు కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు.

విశాఖలో ఆర్పీలు చేస్తున్న నిరసనను ప్రభుత్వం సానుకూలంగా తీసుకుని, చర్చలు జరిపి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

## నక్కపల్లిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల ముసాయిదా జాబితా ప్రదర్శన

- 33 గ్రామ పంచాయతీల్లో జాబితాల అందుబాటులో ఉంచిన అధికారులు

**నక్కపల్లి, ఆగస్టు 25 (మనసులో మాట) :**




మండల వ్యాప్తంగా గల అన్ని గ్రామ పంచాయతీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల ముసాయిదా జాబితాలను ప్రదర్శించారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు మండల పరిషత్ కార్యాలయం వద్ద కూడా ఈ ముసాయిదా జాబితాలను ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచినట్లు మంగళవారం ఎంపీడీఓ కె. చలపతిరావు, పరిపాలనాధికారి డి. సీతారామరాజులు తెలిపారు. ఈ మేరకు 33 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల వివరాలను జాబితాల్లో పొందుపరిచినట్లు వారు తెలిపారు. సంబంధిత గ్రామాల ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు తప్పులు ఉంటే నిబంధనల ప్రకారం అధికారుల దృష్టికి తీసుకురావాలని చలపతిరావు, సీతారామరాజులు కోరారు.

## అజీం ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్‌పై ఎస్‌హెచ్‌జీ మహిళలకు విస్తృత అవగాహన కల్పించాలి

- ఆడపిల్లల ఉన్నత చదువులకు అజీమ్ ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్ 2026-27
- ఏడాదికి రూ. 30 వేల స్కాలర్‌షిప్ ప్రకటన
- వెలుగు సిబ్బంది, వీఓఏలు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి
- బ్రోచర్ ఆవిష్కరణలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**అమరావతి/విజయనగరం, ఆగస్టు 25 (మనసులో మాట) :**





అజీం ప్రేమ్‌జీ ఫౌండేషన్ అందిస్తున్న 2026-27 విద్యా సంవత్సరపు స్కాలర్‌షిప్‌పై స్వయం సహాయక సంఘాల మహిళల కుమార్తెలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో అజిమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ప్రతి విద్యార్థిని దరఖాస్తు చేసుకునేలా వెలుగు క్షేత్రస్థాయి సిబ్బంది, వీఓఏలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన బాలికలు ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఇలాంటి అవకాశాలు ఎంతో ఉపయోగం అని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలు.. వారి కుటుంబాల్లో అర్హత కలిగిన బాలికలకు ఈ సమాచారం చేరేలా వీఓఏలు, కమ్యూనిటీ క్యాడర్, వెలుగు సిబ్బంది ఇంటింటికీ అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. ఈ పథకంలో అర్హత కలిగిన ప్రతి విద్యార్థినికి రు. 30 వేల స్కాలర్‌షిప్ అందుతుందని.. 2026-27 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం డిగ్రీ /డిప్లొమా కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థినులు ఈ పథకానికి అర్హులు అని మంత్రి తెలిపారు. 10, 12 తరగతులు ప్రభుత్వ పాఠశాల / కళాశాలలో పూర్తి చేసి ఉండాలని.. ఈ స్కాలర్‌షిప్ 2 5 సంవత్సరాల కాలానికి కోర్సును బట్టి కొనసాగుతుందని మంత్రి చెప్పారు. ఈ స్కాలర్‌షిప్ కోసం మొదటి దశలో ఈ నెల 31 వరకు, రెండో దశలో జనవరి 1, 2027 నుంచి జనవరి 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఇక దరఖాస్తు చేసుకునే వారు ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలు, 10వ మరియు 12వ తరగతి మార్కుల మెమోలు, అడ్మిషన్ ప్రూఫ్ వంటి అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలి. ఈ పథకాన్ని అర్హత ఉన్న ప్రతి విద్యార్థి ఉపయోగించుకునేలా వెలుగు సిబ్బంది, వీఓఏలు తమ పరిధిలోని స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో స్కాలర్‌షిప్ వివరాలను తెలియజేయాలని మంత్రి కోరారు. అర్హత, అవసరమైన పత్రాలు, దరఖాస్తు గడువు తదితర అంశాలను స్పష్టంగా వివరించి, ఆసక్తి ఉన్న విద్యార్థినులకు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. విద్యార్థినుల భవిష్యత్తుకు ఉన్నత విద్యే బలమైన పునాది అని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రతిభావంతులైన బాలికలు చదువును మధ్యలోనే ఆపకుండా ఇలాంటి స్కాలర్‌షిప్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అజిమ్‌ప్రేమ్‌జీ ఫౌండేషన్ పార్ట్‌నర్ ఆర్గనైజేషన్, ప్రాజెక్ట్ మేనేజర్ పి. చిట్టిబాబు, స్టేట్ కోఆర్డినేటర్ కేసీహెచ్. బంగర్రాజు పాల్గొన్నారు.

## సెట్టిపాలెంలో కాఫీ పొడి తయారీ కేంద్రానికి శంకుస్థాపన

**మాకవరపాలెం, ఆగస్టు 25: (మనసులో మాట)**



మాకవరపాలెం మండలం సెట్టిపాలెం గ్రామంలో కాఫీ పొడి తయారీ కేంద్రం ఏర్పాటుకు సెప్టెంబర్ 4వ తేదీన శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జీసీసీ జనరల్ మేనేజర్ తెలిపారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ కార్యక్రమానికి హాజరై శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.

ఈ నేపథ్యంలో కాఫీ పొడి తయారీ కేంద్రం ఏర్పాటు చేయనున్న స్థలాన్ని మాజీ సర్పంచ్ అల్లు రామనాయుడు, జీసీసీ సిబ్బంది పరిశీలించారు. కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన స్థల పరిస్థితులు, ఇతర ఏర్పాట్లపై వారు పరిశీలన చేశారు. సెట్టిపాలెంలో కాఫీ పొడి తయారీ కేంద్రం ఏర్పాటుతో గిరిజన రైతులకు, కాఫీ సాగుదారులకు ప్రయోజనం కలగడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు తెలిపారు.

## టెక్కలి మండల ఎస్‌ఎఫ్‌ఐ నూతన కమిటీ ఏర్పాటు

- విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తాం: ఎస్‌ఎఫ్‌ఐ

**టెక్కలి, ఆగస్టు 25 (మనసులో మాట) :**



విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు తెలిపారు. టెక్కలిలో మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) టెక్కలి మండల నూతన కమిటీని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు పి. రామ్మోహన్ ఆధ్వర్యంలో, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు డి. చందు, కార్యదర్శి ఖగేష్ టెక్కలి మండలంలోని విద్యార్థులతో సమావేశమై విద్యారంగంలో నెలకొన్న సమస్యలు, స్థానిక విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశాలపై చర్చించారు.

శ్రీకాకుళం జిల్లా సహాయ కార్యదర్శి ఉర్జాన దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టెక్కలి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా వంశీ, కార్యదర్శిగా చందు ఎన్నికయ్యారు. వీరితో పాటు 15 మంది సభ్యులతో నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మాట్లాడుతూ టెక్కలి మండలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, విద్యార్థుల హక్కుల సాధన కోసం నూతన కమిటీ ఆధ్వర్యంలో మరింత బలమైన ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు.

# పేద కళాకారులకు గుర్తింపు కార్డులు, పెన్షన్, ఇళ్లు మంజూరు చేయాలి

- విజయనగరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించిన కళాకారులు





**విజయనగరం, ఆగస్టు 25 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**

కళారంగ సమస్యలు పరిష్కరించాలని, కళాకారులకు న్యాయం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు తామాడ రాము, ప్రధాన కార్యదర్శి కాళ కృష్ణ ఆధ్వర్యంలో విజయనగరంలో స్థానిక జ్యోతిరావు , సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కళా ప్రదర్శనలు చేసి అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి డిఆర్వోకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా నిర్మాణ బాధ్యులు బుగత అశోక్ మాట్లాడుతూ సాంస్కృతిక రంగానికి ముఖ్యంగా కళాకారులకు సరైన ప్రోత్సాహం లేనందువలన కళారంగం దుర్భరమైన పరిస్థితిలో నేడు కొట్టుమిట్టాడుతూ వున్నదని, తరతరాలుగా మన జిల్లాలో జానపద, గ్రామీణ, పౌరాణిక, పద్య, నాటక రంగాలలో కళారూపాలు వున్నాయని, వాటికి ప్రభుత్వం నుండి సరైన ఆదరణ, ప్రోత్సాహం కరువైందని, ఆయా కళారంగాలలో నైపుణ్యం కలిగిన కళాకారులకు గుర్తింపు లేకుండా పోయిందని అన్నారు. గతంలో కళాకారులకు ప్రత్యేకమైన పెన్షన్ విధానం వుండేదని ఇప్పుడు పెన్షన్ విధానమే లేకుండా పోయిందని, కళాకారులకు ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదని, సమాజాన్ని చైతన్యవంతులను చేస్తూ వినోదాన్ని, విజ్ఞానాన్ని పంచే కళాకారుల పరిస్థితి దుర్భరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర సాంస్కృతిక శాఖకు ప్రతి ఏటా 500 కోట్ల రూపాయలు కేటాయించాలని, అర్హత కలిగిన 50 సంవత్సరాలు నిండిన ప్రతి పేద కళాకారుడికి నెలకు 10 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రం మాదిరిగా మన రాష్ట్రంలో కూడా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సారధిని ఏర్పాటు చేసి కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రతి కళాకారునికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, నెలలో కనీసం 15 రోజులు పాటు వేతనంతో కూడిన కళా ప్రదర్శనలకు అవకాశాలు కల్పించాలని, నంది నాటకోత్సవాలలో గ్రామీణ, జానపద కళారూపాల విభాగాన్ని పోటీలలో చేర్చి ప్రతి ఏటా తప్పనిసరిగా నిర్వహించాలని, పేద కళాకారులకు మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయించి ప్రభుత్వ ఖర్చులతో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, పురస్కారాల ఎంపికలో పారదర్శకత పాటించి అర్హులైన వారికి మాత్రమే అవార్డులు ఇవ్వాలని, విజయనగరం జిల్లా కేంద్రంలో గురజాడ కళాక్షేత్రాన్ని నిర్మించి మండల కేంద్రాలలో ఓపెన్ థియేటర్లను ఏర్పాటు చేయాలని, కళాకారులకు బస్, రైలు ప్రయాణాలలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.

# అనికో ప్రొడక్షన్స్ సంస్థ 'టైమ్ పారడాక్స్' చిత్రం ముహూర్తపు షాట్ ప్రారంభం

**ఎన్ ఏ డి ,మనసులోమాట ఆగస్టు 25:**





నగరంలోని ద్వారకానగర్, క్వాలిటీ ఇన్ బెంజ్ కృష్ణ హోటల్‌లో మంగళవారం అనికో ప్రొడక్షన్స్ సంస్థ ‘టైమ్ పారడాక్స్’ సినిమా ముహూర్తం షాట్ తో ప్రారంభమైంది. ఈ చిత్రానికి కళ్యాణ్ కౌశిక్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తెలుగులో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రధాన పాత్రల్లో కొత్తవారికి అవకాశం కల్పిస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ముహూర్తం కార్యక్రమానికి సినిమా మెయిన్ లీడ్స్ నటులతో పాటు చిత్ర బృందం హాజరయ్యారు. ఈ చిత్రంలో నిఖిల్ మంగళంపల్లి, సాత్విక్, శ్రీవల్లి, నికిత ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. హిమబిందు లైన్ ప్రొడక్షన్‌లో భాగస్వామ్యం కాగా, కార్తీక్ డీఓపీగా, శివ అసిస్టెంట్ డైరెక్టర్‌గా (ఏడీ) బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కొత్తవారిని ప్రోత్సహిస్తూ రూపొందుతున్న ‘టైమ్ పారడాక్స్’ సినిమా షూటింగ్ నేటి నుంచి ప్రారంభం కావడంతో చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేసింది. సినిమా విజయవంతం కావాలని చిత్ర యూనిట్ ఆకాంక్షించింది.

# ముగిసిన జ్ఞాన జ్యోతి రెండో విడత శిక్షణ కార్యక్రమం.....

- అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్యకు పెద్దపీట.
- అనంతగిరి ఐసీడీఎస్ పీఓ ఎన్ సుగుణ.





**అనంతగిరి ఆగస్టు 25 మనసులో మాట**

అల్లూరి జిల్లా అనంతగిరి మండలం అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మరింత మెరుగైన విద్యా బోధన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందులో భాగంగానే 'జ్ఞాన జ్యోతి' రెండో విడత శిక్షణా తరగతులను విజయవంతంగా నిర్వహించినట్లు అనంతగిరి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్ సుగుణ తెలిపారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల 1 లో గత ఆరు రోజులుగా జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో అనంతగిరి మండలానికి చెందిన మొత్తం 250 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారని సిడిపిఓ ఎన్. సుగుణ పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాలను పటిష్టమైన ప్రీస్కూల్స్ తీర్చిదిద్దేందుకు విద్యాశాఖ, ఐసీడీఎస్ శాఖల సమన్వయంతో ఈ తరగతులు నిర్వహించినట్లు పీఓ సుగుణ వివరించారు. ముఖ్యంగా అంగన్వాడీ పిల్లల ఆరోగ్యం, పౌష్టికాహారం, రక్షణ, సంరక్షణలతో పాటు విద్యా బోధనలో డిజిటల్ సాధనాల వినియోగంపై కార్యకర్తలకు నైపుణ్యాభివృద్ధి కల్పించామన్నారు. 'ఆధార్ శిల నవ చేతన వంటి వినూత్న కార్యక్రమాల అమలు, బడికి పిల్లలను సన్నద్ధం చేయడం, వారి సర్వతో ముఖాభివృద్ధిలో తల్లిదండ్రులను ఎలా భాగస్వాములను చేయాలనే కీలక అంశాలపై నూతన ఒరవడిలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ అందించినట్లు ఆమె స్పష్టం చేశారు. ఆధునిక విద్యాబోధనపై కార్యకర్తల్లో పూర్తి అవగాహన తీసుకురావడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారుఈ 'జ్ఞాన జ్యోతి' కార్యక్రమంలో సూపర్వైజర్లు జి కృష్ణ వేణి, సరస్వతి, సునీత,వరలక్ష్మి, లక్ష్మీదేవి, షకిల,సంతోషి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా కాంప్లెక్స్ తీర్చిదిద్దుతాం

- జిల్లా ప్రజా రవాణా అధికారిణి ప్రవీణా



**రావికమతం ఆగస్టు 25 (మనసులో మాట):**

రావికమతం ఆర్టీసీ కాంప్లెక్స్ ను ప్రయాణికులు అవసరానికి తగిన విధంగా తీర్చిదిద్దుతామని అనకాపల్లి జిల్లా ప్రజా రవాణా అధికారిని ప్రవీణా తెలిపారు. మంగళవారం ఆమె రావికమతం ఆర్టీసీ కాంప్లెక్స్ పరిశీలించారు. ఈ కాంప్లెక్స్ మొత్తం తమ శాఖ అద్దెకి ప్రాతిపదికన ఇచ్చారని తనకు ఇటీవల తెలిసిందన్నారు. దీనిని ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా ఖాళీ చేయించాలని ఇటీవల జిల్లా కలెక్టర్ కు వ్యక్తిగతంగా తనకు పలువురు యువకులు ఫిర్యాదులు ఇచ్చారన్నారు. ఈ మేరకు ఆర్టీసీ కాంప్లెక్స్ ఏ స్థితిలో ఉందో పరిశీలించేందుకు వచ్చానని తెలిపారు. అన్ని దుకాణాలు అద్దె ప్రాతిపదికన ఇచ్చినందున, మరొక ఐదు సంవత్సరాలకు కూడా అద్దెకు ఇవ్వడానికి ఇటీవల టెండర్లు కూడా పూర్తి అయ్యాయని సిబ్బంది ద్వారా తెలిసిందన్నారు. ఈ నేపథ్యంలో కాంప్లెక్స్ లో షాపులు అద్దెకు తీసుకున్న వారికి, ప్రయాణికుల కు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా ప్రయాణికులకు వేచి ఉండేందుకు అవసరమైన కుర్చీలు, మరుగుదొడ్లు, త్రాగునీరు తదితర సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డిపో మేనేజర్ ఆచారి పాల్గొన్నారు.

# రేబాక గూడుపమ్మ తల్లిని దర్శించుకున్న వైసీపీ నేతలు

- అమ్మవారికి కుంకుమ పూజలు.. భక్తులతో సందడిగా ఆలయ పరిసరాలు



**నక్కపల్లి, ఆగస్టు 25 (మనసులో మాట) :**

మండలంలోని రేబాక గూడుపమ్మ తల్లి ఆలయంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, పాయకరావుపేట పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ జగతా శ్రీనులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తమ గోత్రనామాలతో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీనులను ఘనంగా సత్కరించారు. అమ్మవారి దర్శనం కోసం మండలంలోని పలు గ్రామాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తుల సందడితో కళకళలాడాయి. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఆలయానికి వచ్చిన పలువురు భక్తులు అక్కడే వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు. రోజంతా ఆహ్లాదకర వాతావరణంలో గడుపుతూ అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# లవ్ జిహాద్ ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలి: బీజేపీ

**వి మాడుగుల ఆగస్టు 25 (మనసులో మాట )**



మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలో లవ్ జిహాద్ పేరుతో జరుగుతున్న ఘటనల పై పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేపీ ఆదేశాల మేరకు మండల బీజేపీ అధ్యక్షుడు మెలిపాక స్వామి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మాడుగుల సబ్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సాధి ఖాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చట్టపరమైన నిబంధనల ప్రకారం సమగ్రంగా విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఆదర్శనిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## ఆసియా జూనియర్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలో ఎస్ రాయవరం బాలికకు 6 వ స్థానం

**ఎస్. రాయవరం, ఆగష్టు 25, (మనసుమాట):**



ఈనెల 16 నుండి 25 వతేదీ వరుకు జరిగిన ఆసియా జూనియర్ గర్ల్స్ చెస్ ఛాంపియన్ షిప్ 2026 పోటీలలో ఎస్. రాయవరం గ్రామానికిచెందిన భీమరశెట్టి శ్రావ్య శ్రీ 6 వ స్థానంలో నిలిచింది. మహారాష్ట్ర ముంబై లోనిఐటిసి మార్తాలో జరిగిన ఈ పోటీలలో ఆసియాలో 7 దేశాలుకుచెందిన 66మంది చెస్ క్రీడాకారులు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ నుండి శ్రావ్యశ్రీ పాల్గొన్నారు. శ్రావ్యశ్రీ అడ్డురోడ్డులోని ప్రవేట్ పాఠశాలలో 9 వతరగతి చదువుతుంది. ఇప్పటికే శ్రావ్య శ్రీ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి చెస్ పోటీలలోపాల్గొని పలు పతకాలు ను సాధించి తన తల్లిదండ్రులుకు,ఎస్. రాయవరం గ్రామానికి ప్రతిష్ఠను సాధించి పెట్టింది.

## మోటారు బైకు ఢీ కొనడంతో మహిళ దుర్మరణం..

**ఎన్ ఏ డి ,మనసులోమాట ఆగస్టు 25:**



మధురవాడ, చంద్రంపాలెం హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన విషయం మంగళవారం వెలుగులోకి వచ్చింది. స్థానిక సాయిప్రియ గార్డెన్స్ లోని మెట్రో హైట్స్ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న జగ్గుపిల్లా పాపయ్యమ్మ (53) సోమవారం ఉదయం 9:30 గంటల సమయంలో చంద్రంపాలెం వద్ద సర్వీస్ రోడ్డు దాటుతుండగా, వేగంగా నిర్లక్ష్యంగా వచ్చిన బైక్ ఆమెను బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను వేదాంత ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం అపోలో ఆసుపత్రిలో చేర్చగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఆమె మృతి చెందారు. మృతురాలి కుమారుడు జగ్గుపిల్లా నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. పీఎం పాలెం పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## పెయింటర్ హత్య కేసులో ముగ్గురు అరెస్ట్...

**ఎన్ ఏ డి ,మనసులోమాట ఆగస్టు 25:**




చిన్నపాటి వివాదానికి పెయింటర్ ను స్తంభానికి కట్టి వేసి కొట్టి, హత్య చేసిన కేసులో ముగ్గురుని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. కంచరపాలెం రైతు బజార్ పక్కన శ్రీనగర్ ప్రాంత వాసి పెయింటర్ దమ్ము రాజు(36) ఈ నెల 9న, పువ్వుల వ్యాపారి సిమ్మ లక్ష్మీ నుండి ఓ పూలదండ తీసుకొని రేపు డబ్బులు ఇస్తానని చెప్పి అక్కడి నుండి వెళ్తుండగా, ఆమె రెండో కుమారుడు సుమంత్, కృష్ణ కలిసి రాజుని రోడ్డు పక్కన స్తంభానికి కట్టేసి దాడి చేసి తీవ్రంగా గాయపరచగా చికిత్స పొందుతూ కేజీహెచ్ లో మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో రాజు భార్య అన్నపూర్ణ పోలీసులను ఆశ్రయించి, ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటన స్థలం వద్ద సీసీ కెమెరాల ద్వారా పైన పేర్కొన్న నిందితులను గుర్తించి పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం సాయంత్రం పెయింటర్ రాజు మృతదేహాన్ని సంఘటన స్థలం వద్దకు తీసుకొని వచ్చి నిందితులపై, వారికి సహకరిస్తున్న రౌడీ షీటర్ మణికంఠపై తగిన చర్యలు తీసుకోవాలని ధర్నా చేశారు. అనంతరం మృతదేహాన్ని జై భారత్ నగర్ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. సీఐ కోరాడ రామారావు ఆధ్వర్యంలో కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రీ సర్వే, పాస్ పుస్తకాల పంపిణీ వేగవంతం చెయ్యాలి.....

- జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్

**విజయనగరం, ఆగస్టు 25 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**





జిల్లాలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, సమగ్ర భూ సర్వే ప్రక్రియలను మరింత వేగవంతం చేయాలని సంయుక్త కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు విజయనగరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ అధికారులతో ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సెప్టెంబర్ మరియు అక్టోబర్ నెలల లక్ష్యాలు, వెబ్లాండ్ మ్యుటేషన్లు, రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ మరియు పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ నెలలో చేపట్టనున్న పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి ఈకేవైసీ ప్రక్రియను పెండింగ్ లేకుండా సత్వరమే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ ఈకేవైసీ 85 శాతానికి పైగా పూర్తయ్యేలా చూసి, పోర్టింగ్ సర్టిఫికెట్లను డి సెక్షన్‌కు సమర్పించి వెబ్లాండ్2 కు పోర్ట్ చేయాలని ఆదేశించారు. అలాగే, అక్టోబర్ నెలకు సంబంధించి ప్రతిపాదించిన 80 గ్రామాల్లో లాగిన్ పెండింగ్‌లను తక్షణమే క్లియర్ చేయాలని, తహశీల్దార్, ఆర్డీఓ మరియు జేసీ లాగిన్‌లలో ఎటువంటి జాప్యం జరగకుండా నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తి కావాలని హెచ్చరించారు. జిల్లాలో నాలుగో మరియు ఐదవ విడతల సమగ్ర భూ సర్వే పురోగతిపై సమీక్షిస్తూ, గ్రౌండ్ ట్రూథింగ్ పూర్తయిన గ్రామాల్లో వెక్టరైజేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ భోగాపురం, బొండపల్లి, డెంకాడ మండలాల్లో వంద శాతం పూర్తయిందని, మిగిలిన మండలాల్లో కూడా తహశీల్దార్ ఆమోద ప్రక్రియను త్వరగా ముగించాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే పీజీఆర్ఎస్ అర్జీలు మరియు రెవెన్యూ క్లినిక్స్ ద్వారా అందే విజ్ఞప్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, నిర్దేశిత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జేసీ కోరారు. వెబ్లాండ్ మ్యుటేషన్లు మరియు ఐవీఆర్ఎస్ కాల్స్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అధికారులను అప్రమత్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి అరుణకుమారి, సర్వే ఏడి విజయకుమార్, ఆన్లైన్ ద్వారా ఆర్డీఓలు, తహశీల్దార్లు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందాలి

- జిల్లా కలెక్టర్ నిషాంతి టి.

**పాడేరు రూరల్, ఆగస్టు 25 మనసులో మాట**



జిల్లాలో వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం, కాఫీ, మత్స్య, ఏపీసీఎన్ యాప్, సీరికల్చర్, ఏపీఎంఐపీ తదితర ప్రాథమిక రంగాల అభివృద్ధితో పాటు అమలులో ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాల పురోగతిపై జిల్లా కలెక్టర్ నిషాంతి టి. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయా శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ పథకాలతో రైతులు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలను శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై అధికారులతో చర్చించారు. ప్రభుత్వ పథకాల అమలులో సాంకేతిక, పరిపాలనాపరమైన సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సమయానుకూలంగా, పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

ప్రాథమిక రంగాలను మరింత బలోపేతం చేసేందుకు శాఖల వారీగా కార్యాచరణ రూపొందించి, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు, లబ్ధిదారులకు పథకాలపై పూర్తి అవగాహన కల్పించి, వారికి అందాల్సిన ప్రయోజనాలు ఎలాంటి జాప్యం లేకుండా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌కు సంబంధించిన ఐవీఆర్ఎస్ కాల్స్‌పై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌కు సంబంధించిన అంశాలపై రైతులందరికీ అవగాహన కల్పించాలని, రైతులు స్పందించేలా క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.బి. నంద్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి. కర్ణ, జిల్లా సీరికల్చర్ అధికారి రాజేంద్ర ప్రసాద్ బాబు, కాఫీ బోర్డు ఏ.డి. ఆయంత్, పశుసంవర్ధక శాఖ అధికారి కరుణాకర్, మత్స్య శాఖ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## నిజాలు వెలికి తీసి వార్తలు రాయాలి : టెక్కలి సీఐ విజయ్ కుమార్

**టెక్కలి, ఆగస్టు 25 (మనసులో మాట) :**



ప్రతి పాత్రికేయుడు నిజాలను వెలికి తీసి వార్తలు రాసి సమాజానికి అందించాలని టెక్కలి సర్కిల్ ఇన్స్పెక్టర్ అంబటి విజయ్ కుమార్ పాత్రికేయులకు సూచించారు. టెక్కలి లోని సుదర్శన కళ్యాణ మండపంలో మంగళవారం టెక్కలి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సిఐ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టెక్కలి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కూన సుదర్శన రావు, బగాది వాసు ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు, కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదన రావు మాట్లాడుతూ రైతుల బాధలు, రైతులకు అవగాహన కల్పించే వార్తలను పాత్రికేయులు రాయాలని కోరారు.

ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన కూన సుదర్శనరావు, ఉగాది వాసు, రాష్ట్ర ఉత్తమ పాత్రికేయుడు మెలియాపుట్టి సీనియర్ రిపోర్టర్ మాధవరావులను సీఐ విజయ్ కుమార్ చేతుల మీదుగా దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన టెక్కలి సర్కిల్ ఇన్స్పెక్టర్ అంబటి విజయ్ కుమార్ ను టెక్కలి ప్రెస్ క్లబ్ తరుపున జర్నలిస్టులు దుస్సాలువతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో టెక్కలి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సుంకు గోపీనాథ్, ప్రధాన కార్యదర్శి మార్పు పద్మలోచన,వట్టికూల్ల కీర్తికుమార్ గనియ శ్రీనివాస్, రమణ, హనుమంతు, రామరాజు, దండాశి ఈశ్వరరావు, భాస్కర్, హరి, బాలకృష్ణ, ప్రవీణ్, డొక్కరి కృష్ణ, టోకాల గణేష్, సత్తారు రాజశేఖర్, రాంబాబు, హరి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA

# ఎమ్మెల్యే సుందరపు బైకు మీద పర్యటిస్తూ అభివృద్ధి పనులు పరిశీలించారు





**ఎలమంచిలి, ఆగస్టు 25, మనసులో మాట,**

స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మంగళవారం మున్సిపాలిటీలో పర్యటించి అభివృద్ధి పనులు పరిశీలించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సుమారు 25 వార్డుల్లో స్వయంగా పరిశీలించారు.

సుమారు రూ.7.5 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, ఇతర అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు, కార్యకర్తలు, అధికారులు, బైక్ ర్యాలీగా వచ్చారు.

ఈ సందర్భంగా సుందరపు విజయ్‌కుమార్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మున్సిపల్ శాఖ మంత్రి సహకారంతో ఎలమంచిలి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఇంకా అభివృద్ధి చెందాల్సిన రహదారులు, రోడ్ల అభివృద్ధి, స్ట్రీట్ లైటింగ్ వంటి మౌలిక వసతుల కోసం సుమారు రూ.24 కోట్ల నిధుల ప్రతిపాదనలను పరిశీలించినట్లు వెల్లడించారు.

పర్యటన సందర్భంగా వివిధ వార్డుల ప్రజలు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఘన స్వాగతం పలికారు. "థాంక్యూ ఎమ్మెల్యే సార్" అంటూ నినాదాలు చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రజలతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలను తెలుసుకుని, అవసరమైన చోట మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు హామీ ఇచ్చారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పర్యటనపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాదరాజు, ఏఈ నానాజీ, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు ,కూటమి నాయకులు బొద్దపు శ్రీను, ఉటకూటి రమేష్, కొటారి శ్రీను, కొటారు సొంబ, పిట్టా శ్రీను, పల్లా సత్యనారాయణ,కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులతోనే భూసార రక్షణకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి

- ఆత్మ ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులపై రైతులకు శిక్షణ.

**అనంతగిరి ఆగస్టు 25 మనసులో మాట**



వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మ ) ఆధ్వర్యంలో అనంతగిరి మండలం చిలకలగెడ్డ రైతు భరోసా కేంద్రం లో రైతులకు సేంద్రియ ఎరువుల వినియోగం మరియు ప్రాధాన్యతపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మోహన రావు, అనంతగిరి మండల వ్యవసాయ అధికారి రంగా రావు మాట్లాడుతూ. రైతులు రసాయన ఎరువులపైనే పూర్తిగా ఆధారపడకుండా, సేంద్రియ ఎరువుల ప్రాముఖ్యతను గుర్తించాలన్నారు. సేంద్రియ ఎరువుల రకాలు, వాటిని పంటలకు వినియోగించే విధానాలను రైతులకు వివరించారు. అధికంగా రసాయన ఎరువులను వాడటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని, సమతుల్య ఎరువుల వినియోగంతోపాటు సేంద్రియ ఎరువులను కూడా ఉపయోగించాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వల్ల నేలలో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది, పోషకాల లభ్యత పెరగడంతో పాటు భూసారం మెరుగుపడుతుందని తెలిపారు. సరైన పద్ధతుల్లో వీటిని వాడటం ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించుకుని, అధిక పంట దిగుబడిని సాధించవచ్చని పిలుపునిచ్చారు.

అనంతరం రైతులు అడిగిన పలు సందేహాలకు అధికారులు నివృత్తి చేశారు. ప్రకృతి అనుకూలమైన, సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రతి ఒక్కరూ విస్తృతంగా అవలంబించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు రాంబాబు, మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ జ్యోతి మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# పెదబయలులో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహణ కార్యక్రమం...

**పెదబయలు ఆగస్టు 25 మనసులో మాట:**

అల్లూరి సీతారామరాజు జిల్లా లో ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ కార్యాచరణ ప్రారంభించింది.జాతీయ అంధత్వ నియంత్రణ, దృష్టి లోపాల నివారణ కార్యక్రమం (ఎన్ పి సి బి & వి ఐ ) లో భాగంగా 20262027 విద్యా సంవత్సరానికి నిర్వహించే పాఠశాల విద్యార్థుల కంటి పరీక్ష కార్యక్రమం ప్రారంభమై ఫిబ్రవరి 2027 వరకు కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.విద్యార్థుల్లో దృష్టి లోపాలు ఆరంభ దశ లోనే గుర్తించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందించటం ద్వారా వారి విద్యాభ్యాసనికి



ఎలాంటి ఆటంకం కలగకుండా చూడటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ విశవేశ్వరానాయుడు అన్నారు.అలాగే జిల్లా లోని ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ వంటి లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించింది.జిల్లా లోని అన్ని మండలాల్లో ప్రత్యేక బృందలని ఏర్పాటు చేసారు.పెదబయలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 202మంది విద్యార్థులకు కంటి పరీక్ష మంగళవారం నాడు పెదబయలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్. నిఖిల్ పర్యవేక్షణ లో దృష్టి ఐ కేర్ ఒప్టోమెట్రిస్ట్ గాలి జగన్ నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థుల కంటి సమస్యల మీద అవగాహనా కల్పించారు. అలాగే పెదబయలు ప్రభుత్వ ఆసుపత్రి లో సోమవారం నుండి గురువారం వరకు ప్రత్యేక కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగిందని కంటి సమస్యలతో బాధ పడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్. ఆర్. నిఖిల్.పి. సత్య శ్రీ పిలుపునిచ్చారు. అత్యాధునికమైన కంటి పరికారాలు అందుబాటులో ఉంది. ఉచిత శస్త్ర చికిత్సలు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యం తో దృష్టి ఐ కేర్ ప్రతి నెల నిర్వహిస్తుంది.సుదీర్ఘ అనుభవగునుడైన గాలి జగన్ నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల దూర భారాన్ని గ్రహించి ఈ సేవలు నిర్వర్తిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు కపూర్ తదితరులు పాల్గొన్నారు.

# అరకు పంచాయతీ కేంద్రంలో అక్రమ కట్టడాలపై చర్యలు ఏవి?

- ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు.



**డుంబ్రిగూడ, ఆగస్టు 25, మనసులో మాట:-**

మండలంలో అరకు పంచాయతీ కేంద్రంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై చర్యలు ఏవి అని ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి టి సూర్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు పి సురేష్ కుమార్ ప్రశ్నించారు. అరకు పంచాయతీ కేంద్రం నేషనల్ హైవే రోడ్డుకు ఇరువైపులా గిరిజనేతరులు,బినామీదారులు అక్రమ కట్టడాలు నిర్మాణం చేసుకుంటున్నారనీ, 1/70చట్టాన్నిపూర్తిగా విస్మరించి ప్రభుత్వ భూములు, గ్రామ కంఠం భూములు ఆక్రమణలు చేసుకొని దర్జాగా షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మాణం చేసుకుంటున్నారనీ చెప్పారు. తూతూ మంత్రంగా పంచాయతీ,రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారనీ విమర్శించారు. నేరేడు వలస ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన స్థలం కబ్జా చేసి గిరిజనేతరుడు అయిన ఏరుబంటి. శ్రీను,కోరుకొండ. రమేష్ ఇద్దరు కలిసి బినామీ పేర్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసుకుంటున్న కూడా ఎటువంటి చర్యలు తీసుకోకుండా అధికారులు నిద్ర పోతున్నారనీ మండిపడ్డారు.కొయ్యల సంధీశ్వరరావు వెల్డింగ్ షాపు యజమాని ఇప్పటికే అనేక భవనాలు నిర్మాణం చేసుకున్నారనీ,అతని పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదనీ చెప్పారు. టి అప్పలనాయుడు అనే గిరిజనేతరుడు నేషనల్ హైవే, హనుమాన్ జంక్షన్ దగ్గర పెద్ద రెస్టారెంట్ నిర్మాణం చేసుకున్నారనీ, సాక్షాత్తు జాయింట్ కలెక్టర్ ఎంక్వరీ చేసిన ఎటువంటి చర్యలు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అరకు పంచాయితీలో పూర్తిగా 1/70చట్టం దురాక్రమణ జరుగుతుందనీ, జిల్లా కలెక్టర్, ఐటిడిఏ, పీఓ, జాయింట్ కలెక్టర్ వెంటనే స్పందించి గిరిజనేతరులు నిర్మాణం చేస్తున్న భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు కూల్చాలని డిమాండ్ చేశారు.

# సీతంపేట లో ఇంటింటికీ మన్యం పోలీస్

**పాలకొండ, ఆగస్టు 24,మనసులో మాట :**



పాలకొండ నియోజకవర్గం లోశక్తి టీమ్ సీతంపేట మండలంలో "ఇంటింటికీ మన్యం పోలీస్" కార్యక్రమంలో పాల్గొంది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు, ఇబ్బందుల గురించి తెలుసుకోవడం జరిగింది. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులకు తెలియజేయాలని వారికి సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడి, పోలీసులపై నమ్మకం పెంపొందించేలా పాలకొండ శక్తి టీం ఇంచార్జ్ మహిళా ఏఎస్ఐ ఝాన్సీ భాయ్, మహిళా హెడ్ కానిస్టేబుల్ ప్రకృతి, కానిస్టేబుల్ రాము ఈగల్ టీం కానిస్టేబుల్ వెంకటరమణ ఈ అవగాహన కార్యక్రమం పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదంలో యువకుడు మృతి

**ఎస్. రాయవరం, ఆగష్టు 25, (మనసులో మాట):**



ఎస్. రాయవరం మండలం కోనవాని పాలెం జంక్షన్ సమీపంలో సోమవారం అర్ధరాత్రి ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నక్కపల్లిమండలం సిహెచ్ ఎల్ పురం గ్రామానికి చెందిన కోడి వెంకి (చిన్నా)అనేయువకుడు మృతి చెందినట్లు ఎస్ ఐ రమేష్ తెలిపారు. కోర్టుప్రోలులో తన డ్యూటీ పూర్తిచేసుకుని సిహెచ్ ఎల్ పురం బైక్ పై వెళ్తుండగా కోనవానిపాలెం జంక్షన్ వద్ద ముందువెళ్తున్న వాహనాన్ని ఓవర్టేక్ చేసే ప్రయత్నంలో బైక్ డివైడర్ నుఢీకొట్టి పల్టీ పడింది.తల డివైడర్ కు తగలటంతో తీవ్రంగా గాయపడి అక్కడక్కడే మృతి చెందాడు. మంగళవారం నక్కపల్లిప్రభుత్వ ఆసుపత్రి లోశవపరీక్ష నిర్వహించి, కేసు నమోదుచేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఐర్మలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## జనసేన జానీ చేతుల మీదుగా శ్రీ సిద్ధి వినాయక స్వీట్ బేకరీ ప్రారంభోత్సవం



**కురపాం, ఆగస్టు 25,మనసులో మాట :** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం. గరుగుబిల్లి మండలం. గిజబ గ్రామంలోజనసేన పార్టీ ఉద్యమి సభ్యులు దండేల చందు, దండేల వంశీ సోదరుల ఆహ్వానం మేరకుజనసేన పార్టీ సీనియర్ నాయకులు. అరకు పార్లమెంటు జనసేన పార్టీ సమాచార కమిటీ ఆబ్జర్వలు జనసేన జానీ చేతుల మీదుగా శ్రీ సిద్ధి వినాయక ఆంధ్ర పిండి వంటలు స్వీట్ బేకరీ షాపును ప్రారంభించడం జరిగిందని జనసేన జానీ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గిజబ పరిసర ప్రాంతంలో గల ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరుతున్నాం. అదేవిధంగా స్వశకితో స్వీట్ & బేకరీ షాప్ పెట్టి స్వయం ఉపాధి పొందుతున్న దండేల చందు, వంశీ లు నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని జనసేన జానీ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ సభ్యుడు మత్స పుండరీకం, గిజబ జనసేన నాయకులు సుధా, పోల శంకర నారాయణ, దండేల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**పాలకొండ, ఆగస్టు 24, మనసులో మాట :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థిని విద్యార్థులకు స్థానిక స్టేట్ బ్యాంక్ మేనేజర్ ఎర్రమల్లి సోమశేఖర్ బహుమతులు ప్రిన్సిపాల్ హరగోపాల్ చేతుల మీదుగా అందజేశారు..కళాశాలలో చదువుతున్న 120 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 200 రూపాయలు విలువగల లంచ్ బాక్స్ లను అందజేశారు. వాటి విలువ 24 వేల రూపాయలు ఉంటుందని తెలియజేశారు.ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అంటే తనకు ఎంతో అభిమానం అని అలాగే తన మిత్రుడు వేమూరి హరగోపాల్ ఈ కళాశాల ప్రిన్సిపాల్ గా ఉండడం తనకు ఆనందంగా ఉందని జిల్లాలో ఫిజిక్స్ సబ్జెక్టులో పేరు పొందిన హరగోపాల్ ఈ కళాశాలలో ఉండడం విద్యార్థుల అదృష్టమని, అందుకే తన వంతు సాయంగా విద్యార్థులకు ఈ బహుమతులు అందజేయడం జరిగిందని ఎర్రమల్లి సోమశేఖర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటుగా కళాశాల ఏజీఎంఓ పైల శంకర్ రావు, సీనియర్ అధ్యాపకులు గోవిందరావు, వెలమల అప్పారావు పాల్గొన్నారు.

## నిర్మాణంలో విషాదం విద్యుత్ షాక్ తో మేస్త్రీ బలి



**నాతవరం ఆగస్టు 25 (మనసులో మాట)** నాతవరం మండలం వై.బి.పట్నంలో విషాదం చోటుచేసుకుంది. ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ తో తాపీ మేస్త్రీ మృతి చెందాడు. కాకినాడ జిల్లా తుని మండలం మరువాడ గ్రామానికి చెందిన తంగేళ్ల శ్రీనివాసరావు (37) వై.బి.పట్నంలో ఒక ఇంటి నిర్మాణ పనిలో ఉన్నాడు. సోమవారం సాయంత్రం సిమెంట్ తొలగిస్తుండగా విద్యుత్ వైరును పక్కకు తప్పించే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ వై. తారకేశ్వర రావు మంగళవారం తెలిపారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో గన్నెల, రామకృష్ణనగర్‌లో తనిఖీలు నిర్వహణ



**అరకులోయ,ఆగస్టు 25 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాబోయే పర్యటనను పురస్కరించుకునిఅరకులోయ మండలం గన్నెల పంచాయతీ పరిధిలోని గన్నెల,రామకృష్ణ నగర్ గ్రామాల్లో అధికారులు ముమ్మరంగాతనిఖీలునిర్వహించారు.మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ అధికారులతో కలసి ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి అసౌకర్యలు, ఆవాంఛనియా సంఘటనలు జరగకుండా, అలాగే పర్యటనను విజయవంతం చేసేందుకుగాను స్థానిక పరిపాలనా యంత్రాంగం, వివిధ శాఖల అధికారులు ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే గన్నెల, కృష్ణ నగర్ గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలోని హెలిప్యాడ్ స్థలాలు, సభా ప్రాంగణాలు, విఐపి రూట్లు ముఖ్యమంత్రి ప్రజాప్రతినిధులతోమాట్లాడేందుకుకేటాయించినప్రాంతాలను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో పాల్గొన్న అధికారులు గ్రామాల్లో పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, తాగునీరు, రహదారుల మరమ్మతులపై దృష్టి సారించి, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సిబ్బందిని ఆదేశించారు. అలాగే భద్రతా పరమైన చర్యల నిమిత్తం పోలీసు యంత్రాంగంతో కలిసి వివిధమార్గాలనుసమీక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడురాక సందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలు తెలుసుకునే అవకాశం ఉన్నందున, గ్రామాల్లోని అన్ని శాఖల పనితీరు, సంక్షేమ పథకాల అమలు తీరుపై సమాచారాన్ని సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఉత్తమ నినాద విజేతలకు ఘనంగా బహుమతులు ప్రధానం





**విజయనగరం, ఆగస్టు 25 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :** అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ సందర్భంగా జిల్లా యంత్రాంగం నిర్వహించిన ఉత్తమ నినాదం పోటీల విజేతలకు జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్ చేతులమీదుగా మంగళవారం బహుమతి ప్రధానం జరిగింది. ఉత్తమ నినాదానికి లక్ష రూపాయల బహుమతి ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఉత్తమంగా రెండు నినాదాలు ఎంపిక కావడంతో, బహుమతి కింద చెరో రూ.50 వేలు చొప్పున ఇద్దరికి అందజేశారు. "ఉత్తరాంధ్రకు మణిహారం స్వర్ణాంధ్రకు శ్రీకారం" నినాదాన్నిచ్చిన పల్నాడుకు చెందిన, వివిఐటీ విద్యార్థి చెరుకూరి నాగసాయి, "స్వర్ణాంధ్రకు ధృవతార ఉత్తరాంధ్ర ప్రగతికి తార" నినాదాన్ని రూపొందించిన విజయనగరం జిల్లా పిఎస్సార్ పాఠశాల విద్యార్థి ఏ.శ్రీకైరవి కి రూ.50 వేలు విలువైన చెక్కులను జేసి అందజేశారు. ఈ బహుమతిని సిఎంఆర్ టెక్స్టైల్స్ అండ్ జ్యూయలర్స్, విశాఖపట్నం స్పాన్సర్ చేసింది. బహుమతి పంపిణీ కార్యక్రమంలో డీఈవో మాణిక్యం నాయుడు, విజేతల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## అరకులోయలో మండల జనసేనలో ఆశావహుల సమన్వయ కమిటీ ఏర్పాటు



**అరకులోయ, ఆగస్టు 25 (మనసులో మాట):** అరకులోయ మండల జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్ట్యా ఆశావహుల సమన్వయకమిటీని ఏర్పాటు చేసినట్లు అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ కాంటాక్ట్ చెట్టి చిరంజీవి తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతోమాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అరకులోయ మండల పరిధిలో పార్టీ తరఫునపోటీచేయాలనుకుంటున్న ఆశావహులను గుర్తించి,వారి వివరాలను పార్టీ అధిష్టానానికి నివేదించడమే ఈ కమిటీ ప్రధాన ఉద్దేశ్యంగా ఆయన పేర్కొన్నారు.మండల పరిధిలోని ఆయా స్థానాల్లో పోటీ చేయాలనే ఆసక్తి ఉన్న ఆశావహులతో కమిటీ సభ్యులు సమన్వయం చేసుకుని, వారికి రాజకీయం లో పట్టు, ప్రజల్లో ఉన్న ఆదరణ, పార్టీ కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యం, స్థానికంగా పార్టీ బలోపేతానికి చేసిన కృషి తదితర అంశాలను పరిశీలించడంజరుగుతుందన్నారు. అందుకుఅనుగుణంగా గుర్తించిన ఆశావహుల వివరాలను సమగ్రంగా సేకరించి పార్టీ అధిష్టానానికి నివేదికఅందజేయనున్నామన్నారు.అనంతరం పార్టీ అధిష్టానం సూచనలు, నిర్ణయాలకు అనుగుణంగా తదుపరి ఎన్నికల కార్యాచరణ కొనసాగనుందని చిరంజీవి తెలిపారు. ఆశావహుల సమన్వయ కమిటీ సభ్యులుగా అల్లంగి రామకృష్ణ,సమర్ది నరేష్,అర్మానైని చిన్నా,పాంగి అప్పన్న,గరం గిరిబాబు,గత్తుం లక్ష్మణ్ రావులను ఎంపిక చేసినట్లు ఆయనప్రకటించారు.

## ఏటీఎం కార్డు మార్చి.. రూ.2.75 లక్షలు కాజేశాడు

- వృద్ధుడి కార్డుతో హైదరాబాద్ నుంచి కోయంబత్తూరు వరకు నగదు డ్రా.. నిందితుడి అరెస్టు



**విశాఖపట్నం సిటీ, ఆగస్టు 25 ( మనసులో మాట ) :** సాయం చేస్తానంటూ ఏటీఎం కేంద్రంలోకి వచ్చిన ఓ వ్యక్తి.. 70 ఏళ్ల వృద్ధుడి ఏటీఎం కార్డును చాకచక్యంగా మార్చేసి రూ.2.75 లక్షలు కాజేశాడు. హైదరాబాద్, బెంగళూరు, కోయంబత్తూరు, గాజువాక ప్రాంతాల్లో నగదు తీసుకున్న నిందితుడిని ఎంవీపీ నేర విభాగం పోలీసులు నిఘా కెమెరాల ఆధారంగా పట్టుకున్నారు. ఎంవీపీ కాలనీకి చెందిన అరంగి జగదీష్ (70) జూలై 25న రాత్రి 7.25 గంటలకు వెంకోజిపాలెంలోని ఎస్బీఐ ఏటీఎం కేంద్రానికి వెళ్లారు. నగదు తీసుకుంటుండగా సాయం చేస్తానంటూ వచ్చిన వ్యక్తి.. ఆయనకు తెలియకుండా అసలు కార్డును మరో కార్డుతో మార్చేశాడు. అనంతరం అసలు కార్డుతో హైదరాబాద్, కూకట్‌పల్లి, బెంగళూరు, కోయంబత్తూరులో రూ.2.40 లక్షలు, గాజువాకలో రూ.35 వేల నగదును తీసుకున్నాడు. ఖాతా వివరాలను పరిశీలించిన జగదీష్ ఆగస్టు 23న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి ఉప పరిశీలకుడు ఎస్.రాజు దర్యాప్తు చేపట్టారు. వెంకోజిపాలెం, నగర నిఘా నియంత్రణ కేంద్రంలోని కెమెరాల దృశ్యాలు, ఫోన్ సంప్రదింపుల వివరాలను పరిశీలించి నిందితుడిని గుర్తించారు.

# నీట్ పీజీ పరీక్షకు జిల్లాలో 3 కేంద్రాలు : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25 , మనసులో మాట:**

ఈ నెల 30న ఆదివారం జరగనున్న నీట్ పీజీ2026 పరీక్షలను జిల్లాలో అత్యంత పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మొత్తం 3 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఆదివారం ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. ఎచ్చెర్ల మండలంలోని శ్రీ శివాని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ చిలకపాలెం జంక్షన్ లో 270 సీటింగ్ సామర్థ్యం, శ్రీ వెంకటేశ్వర కాలేజ్




ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్సిటీ ప్రక్కన లో 100 సామర్థ్యం, నరసన్నపేట లోని కోర్ టెక్నాలజీస్ లో 312 సీటింగ్ సామర్థ్యంతో కలిపి మొత్తం 682 సీటింగ్ సామర్థ్యంతో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద ఎస్పీ పర్యవేక్షణలో గట్టి భద్రతతో పాటు అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నిరోధక ఉత్తర్వుల కింద 163 2 బిఎన్ఎస్ఎస్ నిబంధనలు అమలు చేసి సమీపంలోని జిరాక్స్, నెట్ సెంటర్లను మూసివేయించాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు తీసుకు రాకూడదని, నిరంతర సీసీ కెమెరాల్లో నిఘా ఉంచుతామని చెప్పారు. అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు నడపాలని, నిరంతర విద్యుత్, ఇంటర్నెట్ సరఫరా, వైద్య సిబ్బందితో కూడిన ప్రథమ చికిత్స, అంబులెన్స్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, వెలుతురు వంటి మౌలిక సదుపాయాలు పర్యవేక్షించేందుకు శ్రీకాకుళం ఆర్డీవో నోడల్ అధికారిగా వ్యవహరించనున్నారని, కేంద్రాల లోపలికి ప్రసార మాధ్యమాల వారికి అనుమతి ఉండదని తెలిపారు. సమావేశంలో డిఆర్ఓ విశ్వేశ్వర రావు, ఆర్డీవో సాయి ప్రత్యూష, వైద్య ఆరోగ్య, ఆర్టీసీ, పోలీసు శాఖల అధికారులు, ఆయా పరీక్షా కేంద్రాల ప్రతినిధులు హాజరయ్యారు.

# తెలుగుకు గొడుగు పట్టిన గిడుగు: రాష్ట్ర అధికారభాషా సంఘం అధ్యక్షులు త్రివిక్రమరావు

**విజయనగరం టౌన్, ఆగస్టు 25 (మనసులో మాట) :**

వ్యావహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు తెలుగు వారికి చిరస్మరణీయుడని, తెలుగుకు గొడుగు పట్టిన గిడుగుకు మన గుండెల్లో సుస్థిర స్థానం పదిలపరచాలని రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.త్రివిక్రమరావు పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక వైభవం పేరుతో గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకుని సన్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భాషకోసమే తన జీవితమంతా పోరాటం చేసిన కలం యోధుడు, తెలుగు భాషకు దశ, దిశ నిర్దేశించిన భాషా వైతాళికులు, గ్రాంధిక భాష మార్గం మార్చి, వాడుక భాషకు ప్రాణం పోసిన మేరునగధీరుడు గిడుగు



రామమూర్తి పంతులు అని, 'కావ్య భాష వద్దు వ్యవహారిక భాష ముద్దు" అనే నినాదంతో ఉద్యమం చేపట్టి తెలుగు సాహిత్యంలో చారిత్రాత్మక మార్పుకు శ్రీకారం చుట్టారని అన్నారు. సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ మన తెలుగు ప్రాచీన భాష, శాతవాహనుల కాలంలో జనించి, మధ్యయుగకాలంలో ప్రరిఢవిల్లి, 'దేశ భాషలందు తెలుగు లెస్స' అన్న కీర్తిగడించిన తెలుగు వారిగా పుట్టినందుకు గర్వపడాలని అన్నారు.

**గిడుగు రామమూర్తి సేవా పురస్కారాల ప్రదానం**

మధురమైన మాతృభాషను పరిరక్షణకు విశేష కృషి చేస్తున్నందులకు వాగ్దేవీ సమారాధనమ్ వ్యవస్థాపకురాలు ప్రొఫెసర్ స్వప్న హైందవికి, అయోధ్య బాలక్ రామమందిర్ ట్రస్ట్ అధ్యక్షులు కుసుమంచి సుబ్బారావుకు, భాష, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణలో కృషిచేస్తున్నందులకు సన్ స్కూల్‌కు గిడుగు రామమూర్తి సేవా పురస్కారాలను గురుప్రసాద్‌తో కలసి అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.త్రివిక్రమరావు ప్రదానం చేసారు.ఈ కార్యక్రమాన్ని ప్రాజక్టు ఛైర్ పర్సన్ గురాన రాధిక జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సమావేశంలో సన్ స్కూల్ డీన్ రంగా, సమైక్య భారతి సమన్వయకర్త కన్నయ్య, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు సీతారామమూర్తి, తెలుగు భాషా పరిరక్షణ సమితి సలహాదారులు ముళ్లపూడి సుభద్రాదేవి, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళావిభాగం అధ్యక్షురాలు గిరిజా ప్రసన్న,ప్రధాన కార్యదర్శి సాలూరు సంతోషి, ఈపు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార శుద్ధి రంగంలో సరికొత్త చరిత్ర..జిల్లాకు రెండు జాతీయ పురస్కారాలు

**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25 మనసులో మాట,:**

ఆహార శుద్ధి రంగాన్ని విస్తరించడంలోనూ, 'ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల పథకం' (పీఎంఎఫ్ఎంఈ) ను అత్యంత సమర్థవంతంగా అమలు చేయడంలోనూ శ్రీకాకుళం జిల్లా జాతీయ స్థాయిలో మెరిసింది. పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు నిరంతర ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందిస్తూ ఆదర్శంగా నిలిచిన జిల్లాకు రెండు ప్రతిష్ఠాత్మక జాతీయ పురస్కారాలు లభించాయి. న్యూఢిల్లీలో కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ అంగరంగ వైభవంగా నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవంలో కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ చేతుల మీదుగా జిల్లా అధికారులు ఈ అవార్డులను అందుకున్నారు.





**జాతీయ స్థాయిలో మెరిసిన అధికారులు:**

డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ విభాగం కేటగిరీలో పీఎంఎఫ్ఎంఈ పథకాన్ని జిల్లాలో వేగవంతంగా ముందుకు తీసుకెళ్లినందుకు గానూ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్. శ్రీనివాస రావు జాతీయ పురస్కారాన్ని స్వీకరించారు. అలాగే జిల్లా వనరుల వ్యక్తి (డీఆర్పీ) విభాగంలో క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు పూర్తి చేయూతనందించినందుకు జి. సునీల్ కుమార్ ఈ గౌరవాన్ని దక్కించుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, ఉన్నతాధికారుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, ఏపీఎఫ్‌పీఎస్ సీఈఓ జి. శేఖర్ బాబు పాల్గొని విజేతలను, శ్రీకాకుళం జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం శ్రీకాకుళం జిల్లా ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో మరింత ఇనుమడింపజేసిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అభినందించారు. భవిష్యత్తులో జిల్లాలో ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు, కొత్త ఔత్సాహికులను ప్రోత్సహించడానికి ఈ పురస్కారాలు మరింత స్ఫూర్తినిస్తాయని వెల్లడించారు.

# న్యూ ఢిల్లీలో బిసి కమిషన్ ఛైర్ పర్సన్ కు వినతిపత్రం అందజేసిన అశోక్ చక్రవర్తి....

**పాయకరావుపేట,ఆగస్టు 25 మనసులో మాట :**

మండలంలోని పాల్మన్ పేట గ్రామానికి చెందిన మత్స్యకార నాయకుడు మైలపల్లి అశోక చక్రవర్తి మంగళవారం న్యూ ఢిల్లీలోని మోతీబాగ్ బంగ్లా నంబర్ 14 లో జాతీయ బిసి కమిషన్ ఛైర్ పర్సన్ సాధ్వి నిరంజన్ జ్యోతిని ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ బిసి కులాల సామాజిక, ఆర్థిక పరిస్థితులను వివరిస్తూ బిసి వర్గాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని. వినతిపత్రం అందజేశారు. బిసిలకు విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని వివరించారు. వెనుకబడిన బిసి వర్గాల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని కోరారు. బిసిల్లోని ప్రతీ కులం సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలపై తాను అందజేసిన వినతిపత్రాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని బిసి కమీషన్ ఛైర్ పర్సన్ సాధ్వి నిరంజన్ జ్యోతి హామీ ఇచ్చారని అశోక్ చక్రవర్తి తెలిపారు.



# ప్రజారోగ్యానికి విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించం : కమిషనర్





**విజయనగరం టౌన్, ఆగస్టు 25 (మనసులో మాట) :**

ప్రజారోగ్యానికి విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితులలోనూ ఉపేక్షించబోమని కమిషనర్ బాలస్వామి స్పష్టం చేశారు. ఆయన ఆదేశాలతో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, పారిశుధ్య పర్యవేక్షకులు, సిబ్బంది నగరంలోపలు హోటళ్ళ పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఆహార పదార్థాలను పరిశీలించారు. హోటళ్ళ పరిసరాలను గమనించారు. కొన్ని హోటళ్ళలో నిల్వ ఉన్న ఆహార పదార్థాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని అపరాధ రుసుములను విధించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏ ఒక్కరూ వ్యవహరించకూడదని ప్రజల ఆరోగ్యమే ముఖ్యమన్న విషయాన్ని గుర్తించాలని కమిషనర్ బాలస్వామి ఈ సందర్భంగా తెలిపారు. నిల్వ ఉన్న పదార్థాల వల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందని అన్నారు. హోటళ్ళ లో కూడా కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ప్రజలకు అందించాలని సూచించారు. పరిసరాలను, పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆకస్మిక దాడులలో పారిశుధ్య పర్యవేక్షకులు బాలకృష్ణ, పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# పిలకల దశలో వరిసాగుకు యూరియా, పొటాష్ వేసుకోవాలి

**టెక్కలి,ఆగస్టు 25: (మనసులో మాట) :**

ప్రస్తుతం వరి పంట పిలకలు పెట్టే దశలో ఉన్నందున ఒక ఎకరాకు 25 కేజీల యూరియాతో పాటు 20కేజీల పొటాష్ ను కలిపి వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు అన్నారు. కోటబొమ్మాలి మండలం లోని మాసాహెబపేట, తాటిపర్తి గ్రామాల్లో మంగళవారం ఆయన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ గ్రామాల్లో వరి సాగు పిలకలు పెట్టే దశలో ఉన్నందున యూరియా, పొటాష్ వేసుకోవడం వలన పిలకలు సమృద్ధిగా పెట్టి చీడపీడలను తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వీ.ఏ.ఏ దుర్గాప్రసాద్, రైతులు పాల్గొన్నారు.




# "వెల్ఫేర్" దగాకోర్

## ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

(మొదటిపేజీ తరువాయి)

సేకరించి మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఈ సంస్థలో ప్రధానంగా నకిలీ రియల్ ఎస్టేట్ పథకాలు ప్లాట్ల పేరుతో ప్రజలను మోసం చేసినట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ వంటి పలు రాష్ట్రాల్లోని మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేసి నిండా ముంచేసినట్లు ఈడీ గుర్తించింది. విశాఖపట్నంలో 'సొంత ఇల్లు హౌస్ ప్లాట్' (Own Your House Plot) ఇస్తామంటూ ఆకర్షణీయమైన మోసపూరిత పథకాలను ప్రవేశపెట్టి అమాయక పెట్టుబడిదారుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు సుస్పష్టం అయింది. పొంజీ/చిట్ ఫండ్ తరహా మోసానికి పాల్పడి, డబ్బులు రెట్టింపు చేస్తామనే ఆశ కల్పించి, కొన్ని పథకాల ద్వారా డిపాజిట్ చేసిన డబ్బును కొద్ది రోజుల్లోనే రెట్టింపు చేస్తామని పెట్టుబడిదారులను నమ్మించారు. ఈడీ దర్యాప్తు ప్రకారం, వీరు పాత పెట్టుబడిదారులకు మెచ్యూరిటీ సొమ్మును చెల్లించడానికి కొత్తగా చేరిన ఇన్వెస్టర్ల నుండి వసూలు చేసిన నిధులను ఉపయోగించారు. వెల్ఫేర్ గ్రూపు ద్వారా సేకరించిన ప్రజల సొమ్మును రియల్ ఎస్టేట్ ల్యాండ్ లావాదేవీలకు ఉపయోగించకుండా, సంస్థ డైరెక్టర్లు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం మరియు లగ్జరీ వస్తువుల కొనుగోలుకు మళ్లించినట్లు నిర్ధారణ అయింది. నిబంధనలకు విరుద్ధంగా షెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రజల నుండి అనధికారికంగా సేకరించిన డిపాజిట్ల వివరాలను దాచిపెట్టేందుకు సంస్థ యొక్క ఆర్థిక నివేదికలు మరియు అకౌంట్ బుక్స్‌ను తారుమారు చేసినట్లు తెలుస్తోంది. భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా అసలు విలువను తొక్కిపెట్టి, ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులను ఎగ్గొట్టేలా అక్రమ లావాదేవీలు జరిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో వేలాది మంది నుండి వందల కోట్లు వసూలు చేసిన తర్వాత, వీరు ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయాలను (బ్రాంచ్‌లను) రాత్రికి రాత్రే మూసివేసి బోర్డు తిప్పేశారు. దీంతో పెట్టుబడిదారులకు అటు ప్లాట్లు రాక, ఇటు డబ్బులు తిరిగి దొరక్క రోడ్డున పడ్డారు. ఈ అక్రమాలపై ఒడిశా ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగి విజయ ప్రసాద్ నివాసాలపై దాడులు నిర్వహించింది. ఈ సోదాలలో భాగంగా రూ. 1.01 కోట్ల నగదు, 6 లగ్జరీ కార్లను సీజ్ చేయడంతో పాటు సంస్థకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేశారు. వెల్ఫేర్ గ్రూప్ సంస్థకు సంబంధించిన ఆర్థిక అక్రమ లావాదేవీలు మరియు రియల్ ఎస్టేట్ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చట్టపరంగా కఠినమైన దర్యాప్తు చర్యలను చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద ఆగస్టు 2026లో ఈడీ అధికారిక




ప్రకటన విడుదల చేస్తూ .. తమ సోదాల్లో అక్రమ లావాదేవీలకు సంబంధించిన రూ. 1.01 కోట్ల విలువైన పక్కా నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. వెల్ఫేర్ నిధుల మళ్ళింపు ద్వారా కొనుగోలు చేసినట్లు భావిస్తున్న 6 హైఎండ్ లగ్జరీ కార్లను ఈడీ సీజ్ చేసింది. ప్రజల నుండి వసూలు చేసిన సొమ్మును దాచేందుకు మరియు ఇతర లావాదేవీల కోసం ఉపయోగించిన సంస్థ మరియు దాని డైరెక్టర్లకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను ఈడీ తక్షణమే స్తంభింపజేసింది. దీనివల్ల నిధులు మరికొన్ని చోట్లకు చేతులు మారకుండా అడ్డుకట్ట వేసింది. నిందితుల ఆస్తులు, మనీ ట్రయిల్ గుర్తింపు, ఒడిశా క్రైమ్ బ్రాంచ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ గతంలో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ లోతైన దర్యాప్తు చేస్తోంది. రూ. 2,000 కోట్లకు పైగా వసూలు చేసిన డిపాజిట్లు ఏ విధంగా మళ్లించబడ్డాయి అనే మనీ ట్రయిల్ (ఆర్థిక మూలాలు) ను తెలుసుకోవడానికి స్వాధీనం చేసుకున్న కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు మరియు హార్డ్ డిస్క్‌లను ఈడీ క్షుణ్ణంగా విశ్లేషిస్తోంది. బాధిత పెట్టుబడిదారులకు న్యాయం చేసేలా, అక్రమంగా సంపాదించిన ఈ ఆస్తులను ముందస్తుగా అటాచ్ చేసేందుకు ఈడీ తదుపరి చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై దేశంలోని వివిధ రాష్ట్రాల్లో, పలు ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థల ద్వారా నమోదైన కోర్టు కేసులు మరియు వాటి ప్రస్తుత స్థితిని పరిశీలిస్తే.. జార్ఖండ్‌లోని సీబీఐ ఆర్థిక నేరాల విభాగం (EOW, Ranchi) మరియు అవినీతి నిరోధక శాఖ (ACB, Dhanbad) సెప్టెంబర్ 13, 2017న వెల్ఫేర్ సంస్థపై ఎఫ్ఐఆర్ (FIR) నమోదు చేసింది. ప్రజల నుండి డిపాజిట్లు వసూలు చేసి మోసం చేయడం (Deposit Mobilisation), నమ్మకద్రోహం (Criminal Breach of Trust) వంటి చట్టవిరుద్ధ చర్యలపై ఈ కేసు నడుస్తోంది. జార్ఖండ్‌లోని కోడెర్మా బ్రాంచ్‌లో పెట్టుబడిదారుల నుండి భారీగా వసూలు చేసిన నిధులను తిరిగి చెల్లించకుండా ఎగ్గొట్టారనే ఆరోపణలపై సీబీఐ ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్లు మరియు విచారణ ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఒడిశాలో సుమారు రూ. 2 కోట్లకు పైగా నగదు డిపాజిట్లను వసూలు చేసి, బోర్డు తిప్పేసిన కేసులో ఒడిశా క్రైమ్ బ్రాంచ్ (EOW) పోలీసులు మళ్ల విజయ ప్రసాద్‌ను సెప్టెంబర్ 2021లో విశాఖపట్నంలో అరెస్ట్ చేసి, ట్రాన్సిట్ రిమాండ్‌పై ఒడిశాకు తరలించారు. ఈ కేసు ఒడిశా డిపాజిటర్ల ప్రయోజనాల పరిరక్షణ చట్టం, 2011 (OPID Act, 2011) మరియు ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (నిషేధ) చట్టం, 1978 కింద నమోదైంది. ఒడిశాలోని ప్రత్యేక కోర్టులో ఈ కేసు విచారణ దశలో ఉంది. జార్ఖండ్ సీఐడీ మరియు లోకల్ పోలీస్ కేసులు జార్ఖండ్‌లోని చైబాసా వంటి పలు ప్రాంతాల్లో స్థానిక బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు జార్ఖండ్ సీఐడీ మరియు స్థానిక పోలీసులు కంపెనీ డైరెక్టర్లపై ఐపీసీ సెక్షన్లు 420 (చీటింగ్), 406 (నమ్మకద్రోహం), 120బి (క్రిమినల్ ప్లాన్) కింద కేసులు నమోదు చేశారు. ఎన్‌సిఎల్‌టి (NCLT) మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) విచారణ జార్ఖండ్ హైకోర్టు ఆదేశాల మేరకు కోల్‌కతా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ సంస్థపై కంపెనీల చట్టం కింద ప్రత్యేక విచారణ జరిపింది. ఈ సంస్థ అక్రమాలకు పాల్పడిందని తేలడంతో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT) లో కూడా దీనికి సంబంధించిన కార్పొరేట్ మరియు దివాలా ప్రక్రియల లీగల్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ కేసు (2026)పైనున్న సీబీఐ, ఒడిశా మరియు జార్ఖండ్ కేసులను (Predicate Offences) ప్రాతిపదికగా తీసుకుని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ నిరోధక చట్టం (PMLA) కింద ఒక సమగ్ర లీగల్ కేసును నమోదు చేసింది. ఆగస్టు 2026 లో జరిపిన సోదాల అనంతరం ఈ కేసు పరిధి మరింత విస్తరించింది. నిందితులపై కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లైంట్ (చార్జ్‌షీట్) దాఖలు చేసేందుకు మరియు సేకరించిన రూ. 2,000 కోట్ల నిధుల మళ్ళింపుపై లీగల్ అటాచ్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చేందుకు ఈడీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఈ సంస్థపై ఐదుకు పైగా రాష్ట్రాల్లో క్రిమినల్, సివిల్ మరియు మనీలాండరింగ్ కోణాల్లో వివిధ కోర్టుల్లో సమాంతరంగా విచారణలు నడుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా వెల్ఫేర్ బాధితులు సరస్వతి వేసిన కేసు, ఆంధ్రప్రదేశ్ లో గుడివాడలో నమోదు చేసిన కేసుతో పాటు వివిధ ప్రాంతాల్లో బాధితులు నమోదు చేసిన కేసులు కూడా కొనసాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా తనకు ఏమీ పట్టనట్టు, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వెల్ఫేర్ ఎమ్డీ మళ్ల విజయ ప్రసాద్, ఆ సంస్థ డైరెక్టర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తీరుపై బాధితులు అగ్రహోదగ్రులు అవుతున్నారు.